## *సూరయె కహఫ్, మక్కీ, రుకూ-12, ఆయతెఁ-110*

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్

1. అల్-హేమ్‌దు-లిల్లా-హిల్ల-జీ-అన్‌జల-తేలా-తబ్ది-హిల్-కితాబ-వలమ్-యజ్-తేల్-లహూ-ఇవజా. 2. ఖయ్యి-మల్-లి-యున్-జిర-బాసన్-షదీదమ్-మిల్-లదున్‌హు-వ-యుబష్-షిరల్-మూమినీ-నల్లజీన-యత్-మలూ-నస్-సాలి-హేతి-అన్న-లహుమ్-అజ్‌రన్-హేసనా. 3. మాకి-సీన-ఫీహి-అబదా. 4. వ-యున్-జిరల్ల-జీన-ఖాలుత్-తఖ-జెల్లాహు-వలదా. 5. మా-ల-హుమ్-బిహీ-మిన్-ఇల్మిన్-వలా-లి-ఆబా-ఇహిమ్-కబురత్-కలిమతన్-తఖ్-రుజు-మిన్-అఫ్-వాహి-హిమ్. ఇన్-యఖూలూన-ఇల్లా-కజిబా. 6. ఫల-తేల్లక-బా-ఖిఉన్-నఫ్-సక-తేలా-ఆసారిహిమ్-ఇల్-లమ్-యూమినూ-బి-హాజల్-హేదీసి-అసఫా. 7. ఇన్నా-జతేల్నా-మా-తేలల్-అర్‌జి-జీనతల్-లహా-లి-నబ్-లువ-హుమ్-అయ్యు-హుమ్-అహే-సను-తేమలా. 8. వ-ఇన్నా-ల-జాఇ-లూన-మా-తేలైహా-సేఈదన్-జురుజా. 9. అమ్-హేసిబ్త-అన్న-అస్-హేబల్-కహ్‌ఫి-వర్-రఖీమి-కానూ-మిన్-ఆ-యాతినా-తేజబా. 10. ఇజ్-అవల్-ఫిత్-యతు-ఇలల్-కహ్‌ఫి-ఫ-ఖాలూ-రబ్బనా-ఆతినా-మిల్-లదున్‌క-రహ్మతన్-వ-హయ్యీ-లనా-మిన్-అమ్‌రినా-రషదా. 11. ఫ-జరబ్నా-తేలా-ఆజా-నిహిమ్-ఫిల్-కహ్‌ఫి-సినీన-తేదదా.

سبحٰن الذی ١٥ ٢٩٤ الكهف ١٨

سُورَةُ الْكَهْفِ مَكِّيَّةٌ وَّهِيَ مِائَةٌ وَّعَشْرُ اٰيَاتٍ وَّاثْنَا عَشَرَ رُكُوْعًا

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ الَّذِیْۤ اَنْزَلَ عَلٰى عَبْدِهِ الْكِتٰبَ وَلَمْ یَجْعَلْ
لَّهٗ عِوَجًا ۝١ قَیِّمًا لِّیُنْذِرَ بَاْسًا شَدِیْدًا مِّنْ لَّدُنْهُ وَیُبَشِّرَ
الْمُؤْمِنِیْنَ الَّذِیْنَ یَعْمَلُوْنَ الصّٰلِحٰتِ اَنَّ لَهُمْ اَجْرًا حَسَنًا ۝٢
مّٰكِثِیْنَ فِیْهِ اَبَدًا ۝٣ وَّیُنْذِرَ الَّذِیْنَ قَالُوا اتَّخَذَ اللّٰهُ
وَلَدًا ۝٤ مَا لَهُمْ بِهٖ مِنْ عِلْمٍ وَّلَا لِاٰبَآئِهِمْ كَبُرَتْ كَلِمَةً
تَخْرُجُ مِنْ اَفْوَاهِهِمْ اِنْ یَّقُوْلُوْنَ اِلَّا كَذِبًا ۝٥ فَلَعَلَّكَ
بَاخِعٌ نَّفْسَكَ عَلٰۤى اٰثَارِهِمْ اِنْ لَّمْ یُؤْمِنُوْا بِهٰذَا الْحَدِیْثِ
اَسَفًا ۝٦ اِنَّا جَعَلْنَا مَا عَلَى الْاَرْضِ زِیْنَةً لَّهَا لِنَبْلُوَهُمْ اَیُّهُمْ
اَحْسَنُ عَمَلًا ۝٧ وَاِنَّا لَجٰعِلُوْنَ مَا عَلَیْهَا صَعِیْدًا جُرُزًا ۝٨
اَمْ حَسِبْتَ اَنَّ اَصْحٰبَ الْكَهْفِ وَالرَّقِیْمِ كَانُوْا مِنْ
اٰیٰتِنَا عَجَبًا ۝٩ اِذْ اَوَى الْفِتْیَةُ اِلَى الْكَهْفِ فَقَالُوْا رَبَّنَاۤ
اٰتِنَا مِنْ لَّدُنْكَ رَحْمَةً وَّهَیِّئْ لَنَا مِنْ اَمْرِنَا رَشَدًا ۝١٠
فَضَرَبْنَا عَلٰۤى اٰذَانِهِمْ فِی الْكَهْفِ سِنِیْنَ عَدَدًا ۝١١

منزل ٤

### సూరయె కహఫ్ 18. (గుహ) మక్కీ 110 వాక్యములు

అమిత దయాళువును ప్రేమించువాఁడునగు అల్లాః పేర

1. తన సేవకునకు గ్రంథము పంపినట్టి దేవునికై సర్వస్తోత్రములున్నవి. అందెట్టి వంకర (విషయము) నుంచలేదు. 2. అది స్థిరమైనది. దేవుని నుండి ఒక ఘోరమైన ఆపద రానున్నది అని భయపెట్టుచు, సత్కార్యములు చేయు విశ్వాసులకు మంచి ఫలితమున్నది. 3. అందు ఎల్లప్పుడు నుందురనియు సంతోషవార్త వినిపించుచున్నది. 4. దేవునికి సంతానమున్నది అని పలుకువారిని భయపెట్టుచున్నది. 5. వారికిఁగాని వారి తాతముత్తాతలకుఁగాని ఈ విషయము తెలియదు. వారి నోటినుండి వచ్చు మాట చాల ఘోరమైనది. వారు పలుకునదంతయు అసత్యము. 6. వారు విశ్వసింపలేదే అని పశ్చాత్తాపమొంది వారి కొఱకు నీవు ప్రాణము గోలుపోదువేమో! 7. ప్రజలలో నెవరు సత్కార్యములు చేయుదురని పరీక్షించుటకు మేము భూమిలో నున్నదానిని అందముగఁజేసితిమి. 8. మరల దానిపైనున్న దానిని కోసివేసి మైదానముగ తప్పక చేయుదుము. 9. ఏమి? పర్వత గుహా నివాసులను, మా శక్తి సూచనలలో చాల ఆశ్చర్యములైన వారిగా నీవు తలఁచుచున్నావా! 10. ఆ యువకులు గుహలో ప్రవేశించునపుడు "ఓ మా ప్రభువా! నీ అనుగ్రహము మాకు నొసంగుము. మా కార్యములలో మేము సన్మార్గమందుండునట్లు చేయుము" అని పలికిరి. 11. ఆ పిదప ఆ గుహలో లెక్కింపఁబడు కొన్ని సంవత్సరముల వఱకు వారి చెవులను తట్టితిమి.

12. సుమ్మ-బ-తేస్‌నా-హుమ్-లి-నత్-లమ-అయ్యుల్-
హిజ్-బైని-అహ్‌సా-లిమా-లబిసూ-అమదా. 13. నహ్‌ను-
నఖుస్సు-అలైక-నబ-అహుమ్-బిల్-హఖ్ఖి. ఇన్న హుమ్-
ఫిత్-యతున్-ఆమనూ-బి-రబ్బిహిమ్-వ-జిద్నా హుమ్-
హుదా. 14. వ-రబత్-నా-అలా-ఖులూ-బిహిమ్-ఇజ్-
ఖామూ-ఫ-ఖాలూ-రబ్బునా-రబ్బుస్-సమావాతి-వల్-
అర్‌జి-లన్-నద్-ఉవమిన్-దూనిహీ-ఇలా-హల్-లఖద్-
ఖుల్నా-ఇజన్-షతతా. 15. హాఉలాఇ-ఖౌము-నత్-తఖజూ-
మిన్-దూనిహీ-ఆలి-హతన్. లౌలా-యాతూన-అలై-హిమ్-
బి-సుల్-తానిమ్-బయ్యి-నిన్-. ఫమన్-అజ్-లము-
మిమ్మనిఫ్-తరా-అలల్లా-హి-కజిబా. 16. వ-ఇజిఅ్-తజల్-
తుమూ-హుమ్-వమా-యత్-బుదూన-ఇల్-లల్లాహ-
ఫావూ-ఇలల్-కహ్‌ఫి-యన్-షుర్-లకుమ్-రబ్బుకుమ్-
మిర్-రహ్-మతిహీ-వయు-హయ్యి-లకుమ్-మిన్-అమ్రి-
కుమ్-మిర్-ఫఖా. 17. వ-తరష్-షమ్‌స-ఇజా-తల-అత్-
తజా-వరు-అన్-కహ్-ఫిహిమ్-జాతల్-యమీని-వ-ఇజా-
గరబత్-తఖ్-రిజు-హుమ్-జాతష్-షిమాలి-వహుమ్-ఫీ-
ఫజ్-వ-తిమ్-మిన్‌హు. జాలిక-మిన్-ఆయా-తిల్లాహి. మన్-
యహ్-దిల్లాహు-ఫహు-వల్-ముహ్-తది-వమన్-యుజ్-
లిల్-ఫలన్-తజిద-లహూ-వలి-య్యమ్-ముర్‌షిదా. 18. వ-
తహ్-సబుహుమ్-ఐ-ఖాజన్-వహుమ్-రుఖూ-దున్-వ-
నుఖల్లి-బు-హుమ్-జాతల్-యమీని-వ-జాతష్-షిమాలి-
వ-కల్-బుహుమ్-బాసితున్-జిరా-అహి-బిల్-వసీద్.
లవిత్-తలఅ్-త-అలైహిమ్-ల-వల్-లైత-మిన్-హుమ్-
ఫిరా-రన్-వల-ములీత-మిన్-హుమ్-రుఅ్‌బా.



ثُمَّ بَعَثْنٰهُمْ لِنَعْلَمَ اَيُّ الْحِزْبَيْنِ اَحْصٰى لِمَا لَبِثُوْۤا اَمَدًا ﴿١٢﴾
نَحْنُ نَقُصُّ عَلَيْكَ نَبَاَهُمْ بِالْحَقِّ ؕ اِنَّهُمْ فِتْيَةٌ اٰمَنُوْا بِرَبِّهِمْ
وَزِدْنٰهُمْ هُدًى ﴿١٣﴾ وَّرَبَطْنَا عَلٰى قُلُوْبِهِمْ اِذْ قَامُوْا فَقَالُوْا
رَبُّنَا رَبُّ السَّمٰوٰتِ وَالْاَرْضِ لَنْ نَّدْعُوَا۠ مِنْ دُوْنِهٖۤ اِلٰهًا لَّقَدْ
قُلْنَاۤ اِذًا شَطَطًا ﴿١٤﴾ هٰۤؤُلَآءِ قَوْمُنَا اتَّخَذُوْا مِنْ دُوْنِهٖۤ اٰلِهَةً ؕ لَوْ
لَا يَاْتُوْنَ عَلَيْهِمْ بِسُلْطٰنٍۭ بَيِّنٍ ؕ فَمَنْ اَظْلَمُ مِمَّنِ افْتَرٰى
عَلَى اللّٰهِ كَذِبًا ﴿١٥﴾ وَاِذِ اعْتَزَلْتُمُوْهُمْ وَمَا يَعْبُدُوْنَ اِلَّا اللّٰهَ
فَاْوٗۤا اِلَى الْكَهْفِ يَنْشُرْ لَكُمْ رَبُّكُمْ مِّنْ رَّحْمَتِهٖ وَيُهَيِّئْ لَكُمْ
مِّنْ اَمْرِكُمْ مِّرْفَقًا ﴿١٦﴾ وَتَرَى الشَّمْسَ اِذَا طَلَعَتْ تَّزٰوَرُ عَنْ
كَهْفِهِمْ ذَاتَ الْيَمِيْنِ وَاِذَا غَرَبَتْ تَّقْرِضُهُمْ ذَاتَ الشِّمَالِ
وَهُمْ فِيْ فَجْوَةٍ مِّنْهُ ؕ ذٰلِكَ مِنْ اٰيٰتِ اللّٰهِ ؕ مَنْ يَّهْدِ اللّٰهُ فَهُوَ
الْمُهْتَدِ ۚ وَمَنْ يُّضْلِلْ فَلَنْ تَجِدَ لَهٗ وَلِيًّا مُّرْشِدًا ﴿١٧﴾ وَ
تَحْسَبُهُمْ اَيْقَاظًا وَّهُمْ رُقُوْدٌ ۖۗ وَّنُقَلِّبُهُمْ ذَاتَ الْيَمِيْنِ وَ
ذَاتَ الشِّمَالِ ۖۗ وَكَلْبُهُمْ بَاسِطٌ ذِرَاعَيْهِ بِالْوَصِيْدِ ؕ لَوِ اطَّلَعْتَ
عَلَيْهِمْ لَوَلَّيْتَ مِنْهُمْ فِرَارًا وَّلَمُلِئْتَ مِنْهُمْ رُعْبًا ﴿١٨﴾



12. ఆ పిదప రెండు పక్షముల వారిలో నెవరు వారుండిన కాలము జ్ఞప్తి యందుంచికొనిరో తెలిసికొనుటకు వారిని లేపితిమి. 13. మేము వారి వాస్తవమైన విషయము నీకు వినిపింతుము. వారు తమ ప్రభువును విశ్వసించిన కొందఱు యువకులు. మేము వారికి జ్ఞానమును హెచ్చుగఁజేసితిమి. 14. వారు స్థిరముగ నిలిచి "భూమ్యాకాశముల ప్రభువు మా ప్రభువు. ఆతని వదలి యితర దైవములను మేము పూజింపము. అట్లు కానిచో మేము చాల అనుచితము పలికిన వారలమగుదుము. 15. ఈ మా జాతివారు దేవుని వదలి యితర దైవములు నియమించికొని యున్నారు. దానిఁగూర్చి ఎందులకు స్పష్టమైన ప్రమాణమువారు తీసికొనిరారు? దేవునిపై అసత్యములు కల్పించువారికంటె అధిక పాపాత్ముఁడెవ్వఁడు? 16. మీరు, వారిని మఱియు దేవుని వదలి వారు పూజించునట్టి ఇతర దైవములను కూడ విడనాడి యున్నపుడు గుహలో ప్రవేశింపుఁడు. మీ ప్రభువు తన అనుగ్రహము మీపై వర్షించును. మీ కార్యములో సౌకర్యమేర్పఱుచును" అని పలికినపుడు మేము వారి హృదయములను స్థిరముగా నుంచితిమి. 17. సూర్యుఁడు ఉదయించునపుడు ఎండవారి గుహనుండి కుడి ప్రక్కకు వాలిపోవుటను, క్రుంకునపుడు ఎండ వారినుండి ఎడమప్రక్కకు తొలఁగిపోవుటను నీవు చూచెదవు. వారు గుహలోని మైదానములో నుండిరి. ఇది దేవుని శక్తి సూచనలకు చేరినది. దేవుఁడు ఎవనికి సన్మార్గము చూపునోవాఁడే సన్మార్గము పొందువాఁడు. ఎవనిని దారి తప్పించునో వానికి సన్మార్గము చూపు సహాయుని నీవు పొందవు. 18. వారు నిద్రించుచున్నప్పటికిని వారు మేలుకొనియున్నారనియే నీవు తలంతువు. వారు కుడిప్రక్కకు ఎడమ ప్రక్కకు పొరలునట్లు చేయుచుంటిమి వారి కుక్క గుహా ద్వారమున తన ముంగాళ్లను చాఁచుకొని యుండెను. నీవు వారిని తొంగి చూచినచో అచ్చటినుండి మరలి పాఱిపోవుదువు. వారివలన భయముతో నిండిపోవుదువు.

19. వ-కజా-లిక-బతేస్నా-హుమ్-లి-యతసా-అలూ-బైన-
హుమ్. ఖాల-ఖా఼ఇలుమ్-మిన్-హుమ్-కమ్-లబి-స్తుమ్.
ఖాలూ-ల-బిస్-నా-యౌమన్-ఔ-బఅ్-జ-యౌమిన్.
ఖాలూ-రబ్బుకుమ్-అఅ్-లము-బిమా-లబిస్-తుమ్. ఫబ్-
అసూ-అ-హద-కుమ్-బి-వరి-ఖికుమ్-హాజిహీ-ఇలల్.
మదీనతి-ఫల్-యన్-జుర్-అయ్యుహా-అజ్కా-తఆ-మన్-
ఫల్-యాతి-కుమ్. బి-రిజ్-ఖిమ్-మిన్-హు-వల్-యత
లతఅ-తఫ్-వలా-యుష్-ఇరన్న-బికుమ్-అహదా. 20.
ఇన్నహుమ్-ఇన్-యజ్-హరూ-అలైకుమ్-యర్-జుమూ-
కుమ్-ఔ-యుఈదూ-కుమ్-ఫీ-మిల్లతి-హిమ్-వలన్-తుఫ్-
లిహూ-ఇజన్-అబదా 21. వ-కజాలిక-అఅ్-సర్నా-
అలైహిమ్-లి-యఅ్-లమూ-అన్న-వఅ్-దల్లా-హి-హఖ్ఖ్-
ఖున్-వ-అన్నస్-సాఅత-లారైబ-ఫీహా-ఇజ్-యత-నాజ-
ఊన-బైన-హుమ్-. అమ్-రహుమ్-ఫఖా-లుబ్-నూ-
అలైహిమ్-బున్యా-నన్. రబ్బు-హుమ్-అఅ్-లము-బిహిమ్.
ఖాలల్--లజీన-గలబూ-అలా-అమ్-రిహిమ్-ల-నత్-
తఖిజన్న-అలైహిమ్-మస్-జిదా. 22. స-యఖూ-లూన-
న లా-న తుర్-రాబి-ఉహుమ్-కల్-బుహుమ్-వ-
యఖూలూన-ఖమ్సతున్-సాదిసు-హుమ్-కల్బు-హుమ్-
రజ్-మమ్-బిల్-గైబి-వ-యఖూ-లూన-సబ్-అతున్-వ-
సామినుహుమ్-కల్-బుహుమ్. ఖుర్-రబ్బీ-అఅ్-లము-
బి-ఇద్దతి-హిమ్-మా-యఅ్-లము-హుమ్-ఇల్లా-ఖలీలున్.
ఫలా-తుమారి-ఫీహిమ్-ఇల్లా-మిరా-అన్. జాహిరన్-వలా-
తస్-తఫ్తి-ఫీహిమ్-మిన్-హుమ్-అహదా.

سبحٰن الذی ١٥ ٢٩٦ الکھف ١٨

وَكَذٰلِكَ بَعَثْنٰهُمْ لِيَتَسَآءَلُوْا بَيْنَهُمْ ؕ قَالَ قَآئِلٌ مِّنْهُمْ
كَمْ لَبِثْتُمْ ؕ قَالُوْا لَبِثْنَا يَوْمًا اَوْ بَعْضَ يَوْمٍ ؕ قَالُوْا رَبُّكُمْ
اَعْلَمُ بِمَا لَبِثْتُمْ ؕ فَابْعَثُوْٓا اَحَدَكُمْ بِوَرِقِكُمْ هٰذِهٖٓ
اِلَى الْمَدِيْنَةِ فَلْيَنْظُرْ اَيُّهَآ اَزْكٰى طَعَامًا فَلْيَاْتِكُمْ بِرِزْقٍ
مِّنْهُ وَلْيَتَلَطَّفْ وَلَا يُشْعِرَنَّ بِكُمْ اَحَدًا ﴿١٩﴾
اِنَّهُمْ اِنْ يَّظْهَرُوْا عَلَيْكُمْ يَرْجُمُوْكُمْ اَوْ يُعِيْدُوْكُمْ
فِىْ مِلَّتِهِمْ وَلَنْ تُفْلِحُوْٓا اِذًا اَبَدًا ﴿٢٠﴾ وَكَذٰلِكَ اَعْثَرْنَا
عَلَيْهِمْ لِيَعْلَمُوْٓا اَنَّ وَعْدَ اللّٰهِ حَقٌّ وَّاَنَّ السَّاعَةَ لَا
رَيْبَ فِيْهَا ۚ اِذْ يَتَنَازَعُوْنَ بَيْنَهُمْ اَمْرَهُمْ فَقَالُوا ابْنُوْا
عَلَيْهِمْ بُنْيَانًا ؕ رَبُّهُمْ اَعْلَمُ بِهِمْ ؕ قَالَ الَّذِيْنَ غَلَبُوْا
عَلٰٓى اَمْرِهِمْ لَنَتَّخِذَنَّ عَلَيْهِمْ مَّسْجِدًا ﴿٢١﴾ سَيَقُوْلُوْنَ
ثَلٰثَةٌ رَّابِعُهُمْ كَلْبُهُمْ ۚ وَيَقُوْلُوْنَ خَمْسَةٌ سَادِسُهُمْ كَلْبُهُمْ
رَجْمًۢا بِالْغَيْبِ ۚ وَيَقُوْلُوْنَ سَبْعَةٌ وَّثَامِنُهُمْ كَلْبُهُمْ ؕ قُلْ
رَّبِّىْٓ اَعْلَمُ بِعِدَّتِهِمْ مَّا يَعْلَمُهُمْ اِلَّا قَلِيْلٌ ؕ فَلَا تُمَارِ فِيْهِمْ
اِلَّا مِرَآءً ظَاهِرًا ۪ وَّلَا تَسْتَفْتِ فِيْهِمْ مِّنْهُمْ اَحَدًا ﴿٢٢﴾

منزل ٤

19. ఇటులే వారు ఒకరి నొకరు ప్రశ్నించుకొనుటకై మేము వారిని లేపితిమి. వారిలోనొకఁడు మీ రెంతసేపు ఉంటిరి అని పలుకఁగా "మేము ఒక దినములేక దానికంటెతక్కువ కాలము ఉంటిమి" అని వారు పలికిరి. పిదప వారు "మీ రెంత కాలముంటిరో మీ ప్రభువునకే బాగుగఁ దెలియును. ఇపుడు మీ యొక్క ఈ రూపాయను మీలో నొకనికిచ్చి ఈ పురమునకు పంపుఁడు. అతఁడు. పోయి అందలి మంచి ఆహారమును చూచి మీ వద్దకు తీసికొనివచ్చును. అతఁడు నెమ్మదిగ పోవలెను. మీ విషయము ఎవరికిని తెలుపకూడదు. 20. వారికి మీ విషయము తెలిసినచో వారు మిమ్ము రాళ్లతో కొట్టి చంపుదురు. లేదా వారు తమ మతములోనికి మిమ్ము త్రిప్పి కొందురు. అపుడు మీకు మేలు లభింపనేరద"ని పలికిరి. 21. ఇటులే దేవుని వాగ్దానము సత్యమనియు, పునరుత్థాన దినము వచ్చుటలో సందేహము లేదనియు తెలిసికొనుటకు ఆ యువకుల విషయము ప్రజలకు తెలిపితిమి. అపుడు వారు పరస్పరము వారి విషయమున వాదించుకొనుచుండిరి. ఆ పిదప "వారి గుహపై నొక కట్టడము కట్టుఁడు. వారి విషయము వారి ప్రభువునకు బాగుగ తెలియును" అని పలికిరి. అందు ఎవరు తమ కార్యమునందు గెలుపొందిరో వారు "మేము వారి చోటున మసీదు కట్టుదుము" అని పలికిరి. 22. ఇఁక "గుహా నివాసులు ముగ్గురుండిరి. నాలుగవది వారి కుక్క" అని కొందఱు పలుకుదురు. మఱి కొందఱు "వారు అయిదుగురుండిరి. ఆఱవది వారి కుక్క" అని పలుకుదురు. వీరు తెలియకుండ గ్రుడ్డిగా పలుకుదురు. మఱికొందఱు, "వారు ఏడుగురుండిరి. ఎనిమిదవది వారి కుక్క" అని పలుకుదురు. "వారి సంఖ్య నా ప్రభువునకు బాగుగ తెలియును. వారి విషయము కొందఱకు మాత్రమే తెలియును' అని పలుకుము. కావున సాధారణమైన వివాదము తప్ప వారినిఁ గూర్చి వాదింపకుము. వారినిఁగూర్చి ఎవ్వనినైనను ప్రశ్నింపకుము.

23. వలా-తఖూ-లన్న-లి-షైఇన్-ఇన్నీ-ఫాఇలున్-జాలిక-గదన్. 24. ఇల్లా-అన్-యషా-అల్లాహు-వజ్-కుర్-రబ్బక-ఇజా-నసీత-వఖుల్-తసా-అన్-యహ్-ది-యని-రబ్బీ-లి-అఖ్-రబ-మిన్-హాజా-రషదా. 25. వ-లబిసూ-ఫీ-కహ్-ఫిహిమ్-సలాస-మిఅతిన్-సినీన-వజ్-దాదూ-తిస్-ఆ. 26. ఖులిల్లాహు-అఅ్-లము-బిమా-లబిసూ-లహూ-గైబుస్-సమావాతి-వల్-అర్జి-అబ్-సేర్-బిహీ-వ-అస్-మిఅ్-మా-ల-హుమ్-మిన్-దూనిహీ-మిన్-వలి-య్యిన్-వలా-యుష్-రికు-ఫీ-హుక్-మిహీ-అహదా. 27. వత్‌లు-మాఊహియ-ఇలైక-మిన్-కితాబి-రబ్బిక-లా-ముబద్దిల-లి-కలి-మాతిహీ-వలన్-తజిద-మిన్-దూనిహీ-ముల్-తహదా. 28. వస్-బిర్-నఫ్-సక-మ-అల్-లజీన-యద్-ఊన-రబ్బ-హుమ్-బిల్-గదాతి-వల్-అషియ్యి-యురీ-దూన-వజ్-హహూ-వలా-తఅ్‌దు-ఐనాక-అన్‌హుమ్-తురీదు-జీ-నతల్-హేయాతిద్-దున్యా-వలా-తుతిఅ్-మన్-అగ్-ఫల్నా-ఖల్-బహూ-అన్-జిక్-రినా-వత్-తబఅ-హవాహు-వకాన-అమ్-రుహూ-పురుతా. 29. వ-ఖులిల్-హఖ్ఖు-మిర్-రబ్బి-కుమ్-ఫమన్-షాఅ-ఫల్-యూమిన్-వమన్-షాఅ-ఫల్-యక్-ఫుర్-ఇన్నా-అఅ్-తద్నా-లిజ్-జాలి-మీన-నారన్-అహాత-బిహిమ్-సురా-దిఖుహా. వ-ఇన్-యస్-తగీసూ-యుగా-సూ-బిమా-ఇన్-కల్-ముహ్-లి-యష్-విల్-వుజూహ. బీసష్-షరాబు. వ-సా-అత్-ముర్-తఫఖా.

سبحن الذی ١٥ ٢٩٧ الكهف ١٨

وَلَا تَقُولَنَّ لِشَيْءٍ إِنِّي فَاعِلٌ ذَٰلِكَ غَدًا ﴿٢٣﴾ إِلَّا أَنْ يَشَاءَ
اللَّهُ ۚ وَاذْكُرْ رَبَّكَ إِذَا نَسِيتَ وَقُلْ عَسَىٰ أَنْ يَهْدِيَنِ
رَبِّي لِأَقْرَبَ مِنْ هَٰذَا رَشَدًا ﴿٢٤﴾ وَلَبِثُوا فِي كَهْفِهِمْ
ثَلَاثَ مِائَةٍ سِنِينَ وَازْدَادُوا تِسْعًا ﴿٢٥﴾ قُلِ اللَّهُ أَعْلَمُ بِمَا
لَبِثُوا ۖ لَهُ غَيْبُ السَّمَاوَاتِ وَالْأَرْضِ ۖ أَبْصِرْ بِهِ وَأَسْمِعْ ۚ مَا
لَهُمْ مِنْ دُونِهِ مِنْ وَلِيٍّ وَلَا يُشْرِكُ فِي حُكْمِهِ أَحَدًا ﴿٢٦﴾
وَاتْلُ مَا أُوحِيَ إِلَيْكَ مِنْ كِتَابِ رَبِّكَ ۖ لَا مُبَدِّلَ لِكَلِمَاتِهِ
وَلَنْ تَجِدَ مِنْ دُونِهِ مُلْتَحَدًا ﴿٢٧﴾ وَاصْبِرْ نَفْسَكَ مَعَ الَّذِينَ
يَدْعُونَ رَبَّهُمْ بِالْغَدَاةِ وَالْعَشِيِّ يُرِيدُونَ وَجْهَهُ ۖ
وَلَا تَعْدُ عَيْنَاكَ عَنْهُمْ تُرِيدُ زِينَةَ الْحَيَاةِ الدُّنْيَا ۖ وَ
لَا تُطِعْ مَنْ أَغْفَلْنَا قَلْبَهُ عَنْ ذِكْرِنَا وَاتَّبَعَ هَوَاهُ وَكَانَ
أَمْرُهُ فُرُطًا ﴿٢٨﴾ وَقُلِ الْحَقُّ مِنْ رَبِّكُمْ ۖ فَمَنْ شَاءَ فَلْيُؤْمِنْ
وَمَنْ شَاءَ فَلْيَكْفُرْ ۚ إِنَّا أَعْتَدْنَا لِلظَّالِمِينَ نَارًا
أَحَاطَ بِهِمْ سُرَادِقُهَا ۚ وَإِنْ يَسْتَغِيثُوا يُغَاثُوا بِمَاءٍ
كَالْمُهْلِ يَشْوِي الْوُجُوهَ ۚ بِئْسَ الشَّرَابُ وَسَاءَتْ مُرْتَفَقًا ﴿٢٩﴾

منزل ٤

23. నేను రేపు ఒక పని చేయుదును అని పలుక కూడదు. 24. కాని దేవుఁడు కోరినచో (చేయుదును) అని పలుకవలెను. నీవు మరచిపోయినపుడు నీ ప్రభువును స్మరింపుము. దీనికంటె సన్మార్గమునకు దగ్గఱిత్రోవ నా ప్రభువు నాకు చూపును అని ఆశించుచున్నానని పలుకుము. 25. ఆ యువకులు తమ గుహలో మూఁడు వందల సంవత్సరములు మఱియు తొమ్మిది సంవత్సరములు హెచ్చుగ నుండిరి. 26. ఎంతకాలము వారుండిరో దేవునికి బాగుగ తెలియును. ఆకాశముల యొక్కయు భూమి యొక్కయు మర్మములు దేవునికి తెలియును. అతఁడెంతో బాగుగ చూచువాఁడు. మఱెంతో బాగుగ వినువాఁడు. అతఁడుదప్ప నితరులెవరును సహాయులు లేరు. అతఁడు తన అధికారములో నెవరిని కూడ చేర్పఁడు అని పలుకుము. 27. నీకు వచ్చిన సందేశమును, నీ ప్రభువు గ్రంథమున పఠింపుము. అతని వాక్యములను మార్చువాఁడు ఎవఁడును లేఁడు. అతని శరణ్యము దప్ప నీవు వేఱు శరణ్యము పొందఁజాలవు. 28. ఎవరు తమ ప్రభువును ప్రాతఃకాలమున సాయంకాలమున ప్రార్థించుచు అతని ప్రీతి పడయకోరుచున్నారో, వారితోఁ గూడి యుండుము. ఇహలోక శృంగారమును కోరుచు వారినుండి నీ కన్నుల దృష్టి దాఁటి పోకూడదు. మేము ఎవని మనస్సును మా ధ్యానమునుండి తొలఁగింపఁగవాఁడు తన కోరికలనే అనుసరించుచు తన కార్యములో మితిమీఱి యున్నాఁడో అట్టి వానిమాట వినకుము. 29. ఇది మీ ప్రభువు నుండి వచ్చిన సత్యము. కావున ఇష్టపడిన వారు నమ్మవచ్చును. ఇష్టపడనివారు తిరస్కరింపవచ్చును. నిశ్చయముగ మేము, పాపాత్ముల కొఱకు అగ్నిని సిద్ధపఱచియున్నాము. దాని తెరలు వారిని క్రమ్ముకొనును. వారు మొఱపెట్టినచో ముఖములను మాడ్చివేయునట్టి చీము వలె నుండు నీరు వారికి లభించును. అది చాల చెడ్డనివాసము. నరకము చాల చెడ్డ నివాసము.

30. ఇన్నల్-లజీన-ఆమనూ-వ-తమి-లుస్-సాలిహేతి-
ఇన్నా-లా-నుజీడే-అజ్‌ర-మన్-అహ్-సన-తమలా. 31.
ఉలా-ఇక-లహుమ్-జన్నాతు-తేద్-నిన్-తజ్‌రీ-మిన్-
తహ్‌తి-హిముల్-అన్-హారు-యు-హేల్-లౌన-ఫీహా-మిన్-
అసావిర-మిన్-జహ-బిన్-వయల్-బసూన-సియా-బన్-
ఖుజ్-రమ్-మిన్-సున్-దుసిన్-వ-ఇస్-తబ్-రఖిమ్-
ముత్-తకి-ఈన-ఫీహా-తేలల్-అరా-ఇకి. నిఽే-మస్-
సవాబు. వ-హేసు-నత్-ముర్-తఫఖా. 32. వజ్-రిబ్-
లహుమ్-మస-లర్-రజు-లైని-జతల్నా-లి-అహేది-హిమా-
జన్న-తైని-మిన్-అతే-నాబిన్-వ-హే-ఫఫ్నా-హుమూ-బి-
నఖ్-లిన్-వ-జ- అల్నా-బైన-హుమా-జేర్-తే. 33. కిల్-
తల్-జన్న-తైని-ఆతత్-ఉకు-లహా-వలమ్-తజ్-లిమ్-
మిన్‌హు-షై-అన్-వఫజ్-జర్నా-ఖిలా-లహుమా-నహరా.
34. వకాన-లహూ-సమ-రున్-ఫఖాల-లి-సాహిబిహీ-వ-
హువ-యుహే-విరుహూ-అనా-అక్‌సరు-మిన్‌క-మాలన్-వ-
అ-తేజ్-ఝు-న-ఫరా. 35. వ-దఖల-జన్నతహూ-వ-హువ-
జాలి-ముల్-లి-నఫ్-సిహీ-ఖాల-మా-అజున్ను-అన్-
తబీద-హాజీహీ-అబదా. 36. వ-మా-అజున్-నుస్-సాతత-
ఖాఇ-మతన్-వల-ఇర్-రుదిత్తు-ఇలా-రబ్బీ-ల-అజి-దన్న-
ఖైరమ్-మిన్‌హా-మున్-ఖలబా. 37. ఖాల-లహూ-సాహి-
బుహూ-వ-హువ-యుహే-విరు-హూ-అ-కఫర్త-బిల్లజీ-
ఖలఖక-మిన్-తురా-బిన్-సుమ్మ-మిన్-నుత్-ఫతిన్-
సుమ్మ-సవ్వాక-రజులా. 38. లాకిన్న-హు-వల్లాహు-రబ్బీ-
వలా-ఉష్‌రికు-బి-రబ్బీ-అహేదా.

سبحٰن الذی ۱۵ ۲۹۸ الكهف ۱۸

اِنَّ الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ اِنَّا لَا نُضِيْعُ اَجْرَ مَنْ
اَحْسَنَ عَمَلًا ﴿۳۰﴾ اُولٰٓئِكَ لَهُمْ جَنّٰتُ عَدْنٍ تَجْرِيْ مِنْ
تَحْتِهِمُ الْاَنْهٰرُ يُحَلَّوْنَ فِيْهَا مِنْ اَسَاوِرَ مِنْ ذَهَبٍ وَّ
يَلْبَسُوْنَ ثِيَابًا خُضْرًا مِّنْ سُنْدُسٍ وَّاِسْتَبْرَقٍ مُّتَّكِـِٕيْنَ
فِيْهَا عَلَى الْاَرَآئِكِ ؕ نِعْمَ الثَّوَابُ ؕ وَحَسُنَتْ مُرْتَفَقًا ﴿۳۱﴾ وَاضْرِبْ
لَهُمْ مَّثَلًا رَّجُلَيْنِ جَعَلْنَا لِاَحَدِهِمَا جَنَّتَيْنِ مِنْ اَعْنَابٍ
وَّحَفَفْنٰهُمَا بِنَخْلٍ وَّجَعَلْنَا بَيْنَهُمَا زَرْعًا ﴿۳۲﴾ كِلْتَا الْجَنَّتَيْنِ
اٰتَتْ اُكُلَهَا وَلَمْ تَظْلِمْ مِّنْهُ شَيْـًٔا ۙ وَّفَجَّرْنَا خِلٰلَهُمَا نَهَرًا ﴿۳۳﴾
وَّكَانَ لَهٗ ثَمَرٌ ۚ فَقَالَ لِصَاحِبِهٖ وَهُوَ يُحَاوِرُهٗٓ اَنَا
اَكْثَرُ مِنْكَ مَالًا وَّاَعَزُّ نَفَرًا ﴿۳۴﴾ وَدَخَلَ جَنَّتَهٗ وَهُوَ
ظَالِمٌ لِّنَفْسِهٖ ۚ قَالَ مَآ اَظُنُّ اَنْ تَبِيْدَ هٰذِهٖٓ اَبَدًا ﴿۳۵﴾
وَّمَآ اَظُنُّ السَّاعَةَ قَآئِمَةً ۙ وَّلَئِنْ رُّدِدْتُّ اِلٰى رَبِّيْ لَاَجِدَنَّ
خَيْرًا مِّنْهَا مُنْقَلَبًا ﴿۳۶﴾ قَالَ لَهٗ صَاحِبُهٗ وَهُوَ يُحَاوِرُهٗٓ
اَكَفَرْتَ بِالَّذِيْ خَلَقَكَ مِنْ تُرَابٍ ثُمَّ مِنْ نُّطْفَةٍ ثُمَّ
سَوّٰىكَ رَجُلًا ﴿۳۷﴾ لٰكِنَّا۠ هُوَ اللّٰهُ رَبِّيْ وَلَآ اُشْرِكُ بِرَبِّيْٓ اَحَدًا ﴿۳۸﴾

منزل ۴

30. నిశ్చయముగ విశ్వసించి సత్కార్యములు చేసినవారి పుణ్యకార్యముల ఫలితమును మేము పోఁగొట్టము. 31.
ఇట్టివారికి శాశ్వతమైన స్వర్గములున్నవి. అందుకాలువలు ప్రవహించును. అందువారు బంగారు కంకణములు ధరించి
సన్నవియు, దట్టమైనవియునగు పచ్చని పట్టు వస్త్రములు ధరించి సింహాసనములపై ఆనుకొని కూర్చుండి యుందురు.
ఇది చాల మంచి ఫలితము. స్వర్గము చాల మంచి నివాసము. 32. ఇద్దఱు మనుష్యుల కథను ఉదాహరణముగ
వారికి తెలుపుము. వారిద్దఱిలోనొకనికి మేము రెండు ద్రాక్షతోఁటల నొసంగితిమి. ఆ రెంటికి చుట్టు ఖర్జూరపుచెట్లు
నిర్మించితిమి. ఆ రెంటిమధ్య పొలము నిర్మించితిమి. 33. ఆ రెండుతోఁటలును బాగుగ ఫలించుచు అందెట్టి కొఱఁత
లేకుండెను. ఆ రెంటి మధ్య కాలువను ప్రవహింపఁజేసితిమి. 34. ఆతనికి మంచి ఫలములు లభించెను. ఆ పిదప
ఆతఁడు తన స్నేహితునితో మాట్లాడుచు నాకు నీకంటె నెక్కువగా ధనమును జనులున్నారు. అని పలికెను. 35.
ఆతఁడు తనకు అన్యాయము చేసికొనువాఁడగుచు తన తోఁటలో ప్రవేశించి, "ఈ తోఁట ఎప్పటి కైనను చెడును అని
నేను తలంపను. 36. పునరుత్థానదినము వచ్చునని నేను తలంపను. ఒకవేళ నా ప్రభువు నొద్దకు నేను
తీసికొనిపోఁబడితినేని అచ్చటకు పోయి దీని కంటె మేలైనది పొందుదును" అని పలికెను. 37. ఆతని స్నేహితుఁడు
ఆతనితో మాటలాడుచు "ఏమి నిన్ను మట్టితో సృజించి పిదప బిందువుతో పుట్టించి పిదప నిన్ను పురుషునిఁగఁ
జేసినట్టి దేవుని తిరస్కరించుచున్నావా! 38. నేను మాత్రము ఆ దేవుఁడే నా ప్రభువు అని నమ్ముచున్నాను. నేను నా
ప్రభువునకు సాటిగ ఎవ్వనిని కల్పింపను.

39. వలౌలా-ఇజ్-దఖల్త-జన్-నతక-ఖుల్త-మా-షా-అల్లాహు-లా-ఖువ్వత-ఇల్లా-బిల్లాహి-ఇన్-తరని-అనా-అఖిల్ల-మిన్‌క-మాలన్-వ-వలదా. 40. ఫ-తేసా-రబ్బీ-అన్-యూతియని-ఖైరమ్-.మిన్-జన్నతిక-వ-యుర్-సిల-తలైహా-హుస్-బానమ్-మినస్-సమాఇ-ఫ-తుస్-బిహే-సఈదన్-జెలఖా. 41. ఔ-యుస్-బిహే-మాఉహా-గౌరన్-ఫలన్-తస్-తతీఅ-లహూ-తలబా. 42. వ-ఉహీత-బి-సమరిహీ-ఫ-అస్-బహ-యుఖల్లి-బు-కఫ్-ఫైహి-అలా-మా-అన్-ఫఖ-ఫీహ. వ-హియ-ఖావి-యతున్-తలా-ఉరూ-షిహా-వ-యఖూలు-యా-లైతనీ-లమ్-ఉష్-రిక్-బి-రబ్బీ-అహదా. 43. వలమ్-తకుల్-లహూ-ఫి-అతున్-యన్-సురూనహూ-మిన్-దూనిల్లాహి-వమా-కాన-మున్-తసిరా. 44. హునా లికల్-వలా-యతు-లిల్లాహిల్-హఖ్‌ఖి. హువ-ఖైరున్-సవా-బన్-వ-ఖైరున్-ఉఖ్‌బా. 45. వజ్-రిబ్-లహుమ్-మసలల్-హయా-తిద్-దున్యా-క-మా-ఇన్-అన్-జెల్నాహు-మినస్-సమాఇ-ఫఖ్-తలతే-బిహీ-నబా-తుల్-అర్జి-ఫ-అస్-బహ. హషీ-మన్ తజ్‌రూ-హుర్. రియాహు వ-కానల్లాహు-తలా-కుల్లి-షైఇన్-ముఖ్- తదిరా. 46. అల్-మాలు-వల్-బనూన-జీనతుల్-హయా-తిద్-దున్యా-వల్-బాఖియా-తుస్-సాలి-హేతు-ఖైరున్-ఇన్‌ద-రబ్బిక-సవా-బన్-వ-ఖైరున్-అమలా. 47. వయౌమ-ను-సయ్యి-రుల్-జిబాల-వ-తరల్-అర్జ-బారి-జెతన్-వ-హెషర్-నా-హుమ్-ఫలమ్-నుగాదిర్-మిన్-హుమ్-అహదా.



وَلَوْلَآ اِذْ دَخَلْتَ جَنَّتَكَ قُلْتَ مَا شَآءَ اللّٰهُ لَا قُوَّةَ اِلَّا بِاللّٰهِ
اِنْ تَرَنِ اَنَا اَقَلَّ مِنْكَ مَالًا وَّوَلَدًا ﴿٣٩﴾ فَعَسٰى رَبِّيْٓ اَنْ
يُّؤْتِيَنِ خَيْرًا مِّنْ جَنَّتِكَ وَيُرْسِلَ عَلَيْهَا حُسْبَانًا مِّنَ السَّمَآءِ
فَتُصْبِحَ صَعِيْدًا زَلَقًا ﴿٤٠﴾ اَوْ يُصْبِحَ مَآؤُهَا غَوْرًا فَلَنْ تَسْتَطِيْعَ
لَهٗ طَلَبًا ﴿٤١﴾ وَاُحِيْطَ بِثَمَرِهٖ فَاَصْبَحَ يُقَلِّبُ كَفَّيْهِ عَلٰى مَآ
اَنْفَقَ فِيْهَا وَهِيَ خَاوِيَةٌ عَلٰى عُرُوْشِهَا وَيَقُوْلُ يٰلَيْتَنِيْ
لَمْ اُشْرِكْ بِرَبِّيْٓ اَحَدًا ﴿٤٢﴾ وَلَمْ تَكُنْ لَّهٗ فِئَةٌ يَّنْصُرُوْنَهٗ
مِنْ دُوْنِ اللّٰهِ وَمَا كَانَ مُنْتَصِرًا ﴿٤٣﴾ هُنَالِكَ الْوَلَايَةُ
لِلّٰهِ الْحَقِّ هُوَ خَيْرٌ ثَوَابًا وَّخَيْرٌ عُقْبًا ﴿٤٤﴾ وَاضْرِبْ لَهُمْ
مَّثَلَ الْحَيٰوةِ الدُّنْيَا كَمَآءٍ اَنْزَلْنٰهُ مِنَ السَّمَآءِ
فَاخْتَلَطَ بِهٖ نَبَاتُ الْاَرْضِ فَاَصْبَحَ هَشِيْمًا تَذْرُوْهُ
الرِّيٰحُ وَكَانَ اللّٰهُ عَلٰى كُلِّ شَيْءٍ مُّقْتَدِرًا ﴿٤٥﴾ اَلْمَالُ وَ
الْبَنُوْنَ زِيْنَةُ الْحَيٰوةِ الدُّنْيَا وَالْبٰقِيٰتُ الصّٰلِحٰتُ خَيْرٌ
عِنْدَ رَبِّكَ ثَوَابًا وَّخَيْرٌ اَمَلًا ﴿٤٦﴾ وَيَوْمَ نُسَيِّرُ الْجِبَالَ وَ
تَرَى الْاَرْضَ بَارِزَةً وَّحَشَرْنٰهُمْ فَلَمْ نُغَادِرْ مِنْهُمْ اَحَدًا ﴿٤٧﴾



39. నీవు తోఁటలో ప్రవేశించినపుడు దేవుఁడు కోరునదే అగును. దేవుఁడొసంగు శక్తి తప్ప వేఱు శక్తి లేదు అని ఎందుకు పలుకకుంటివి. నీ కంటె నాకు ధనమును సంతానమును తక్కువగ నుండుటను నీవు చూచుచున్నావు. 40. అయిననేమి? నా ప్రభువు నీ తోఁట కంటె మేలైనది నా కొసంగి, ఆకాశమునుండి ఒక ఆపద నీ తోఁటపై నంపినచో అది తెల్లవాఱు సరికి నున్నని మైదానమై పోవును. 41. లేదా తెల్లవాఱుసరికి అందలి నీరు ఆఱిపోయిన పిదప నీవు దానిని వెదకి తీసికొని రాలేవు అని నేను ఆశించుచున్నాను" అని పలికెను. 42. అతని ఫలమంతయు నాశము చేయఁబడెను. ఆ పిదప తెల్లవాఱు సరికి అందు తాను ఖర్చుపెట్టిన ధనమునకు చింతపడుచు తనచేతులను నలుపుకొనసాగెను. ఆ తోఁట తన పందిళ్లతో పాటు పడియుండెను. "నేను నా ప్రభువునకు సాటి కల్పింపక యుంటినేని ఎంత బాగుండెడిది" అని పలుకసాగెను. 43. దేవుఁడు దప్ప అతని జనులు అతనికి తోడు పడఁజాలకపోయిరి. అతఁడు కూడ ప్రతీకారము చేయలేకపోయెను. 44. ఇట్టి సమయములో సత్యమైన దేవుఁడే తోడు పడఁగల వాఁడు. అతఁడు ఒసంగు పుణ్యమే మేలైనది. అతఁడు ఒసంగు ఫలితమే శ్రేష్టమైనది. 45. ఇహలోక జీవనము యొక్క ఉపమానము వారికి తెలుపుము. అది మేము ఆకాశమునుండి కురియించిన నీటిని పోలి యున్నది. పిదప దాని వలన భూమి మీఁద పచ్చిక దట్టముగా మొలచెను. తుదకు అది పొడిపొడిగనై గాలిలో నెగుర సాగెను. దేవుఁడు ప్రతి వస్తువుపై శక్తి గలిగి యున్నాఁడు. 46. ధనమును, కుమారులను ఇహలోకమునకు అలంకారములు. స్థిరముగ నుండు పుణ్యములు, వాని ఫలితమును బట్టియు ఆశను బట్టియు నీ ప్రభువు నొద్ద చాల శ్రేష్ఠములైనవి. 47. ఆ దినమున మేము పర్వతములను చలింపఁజేయుదుము. నీవు భూమిని సమప్రదేశముగ చూచెదవు. జనులను (ఒక చోట) చేర్పుదుము. వారిలో నొకరినైనను వదలము.

48. వ-ఉరిజూ-తలా-రబ్బిక-సెఫ్‌ఫా. ల-ఖద్-జీ-తుమూనా-కమా-ఖ-లఖ్‌నా-కుమ్-అవ్వల-మర్రతిన్-బల్-జ-అమ్-తుమ్-అల్లన్-నజ్‌అల-లకుమ్-మౌ-ఇదా. 49. వ-వుజి-అల్-కితాబు-ఫ-తరల్-ముజ్-రిమీన-ముష్-ఫిఖీన-మిమ్మా-ఫీహి-వ-య-ఖూలూన-యా-వై-లతనా-మా-లి-హాజల్-కితాబి-లా-యుగా-దిరు-సగీ-రతన్-వలా-కబీ-రతన్-ఇల్లా-అహ్-సాహా. వ-వజదూ-మా-అమిలూ-హాజి-రన్-వలా-యజ్-లిము-రబ్బుక-అహదా. 50. వ-ఇజ్-ఖుల్నా-లిల్-మలాఇ-కతిస్-జుదూ-లి-ఆదమ-ఫ-సజదూ-ఇల్లా-ఇబ్-లీస. కాన-మినల్-జిన్ని-ఫ-ఫసఖ-అన్-అమ్రి-రబ్బిహీ. అఫ-తత్-తఖి-జూనహూ-వ-జుర్రి-య్యతహూ-ఔ-లియాఅ-మిన్-దూనీ-వ-హుమ్-లకుమ్-అదు-వ్వున్-. బీస-లిజ్-జా-లిమీన-బదలా. 51. మా-అష్-హత్తు-హుమ్-ఖల్-ఖస్-సమా-వాతి-వల్-అర్‌జి-వలా-ఖల్‌ఖ-అన్-ఫుసి-హిమ్-వమా-కున్తు-ముత్-తఖిజల్-ము-జిల్లీన-అజుదా. 52. వ-యౌమ-యఖూలు-నాదూ-షుర-కాఇ-యల్లజీన-జ-అమ్-తుమ్-ఫ-ద ఔ-హుమ్-ఫలమ్-యస్-తజీబూ-లహుమ్-వ-జ-అల్-నా-బైన-హుమ్-మౌ-బిఖా. 53. వ-రఅల్-ముజ్-రిమూ-నన్-నార-ఫ-జన్నూ-అన్న-హుమ్-ముహా-ఖి-ఊహా-వ-లమ్-యజిదూ-అన్-హా-మస్-రిఫా. 54. వల-ఖద్-సర్రఫ్‌నా-ఫీ-హాజల్-ఖుర్-ఆని-లిన్నాసి-మిన్-కుల్లి-మస-లిన్-వ-కానల్-ఇన్-సాను-అక్-సర-షైఇన్-జదలా.

سبحٰن الذی ۱۵ ۳۰۰ الکهف ۱۸

وَعُرِضُوْا عَلٰى رَبِّكَ صَفًّا ؕ لَقَدْ جِئْتُمُوْنَا كَمَا خَلَقْنٰكُمْ
اَوَّلَ مَرَّةٍۢ ؗ بَلْ زَعَمْتُمْ اَلَّنْ نَّجْعَلَ لَكُمْ مَّوْعِدًا ﴿٤٨﴾ وَوُضِعَ
الْكِتٰبُ فَتَرَى الْمُجْرِمِيْنَ مُشْفِقِيْنَ مِمَّا فِيْهِ وَ
يَقُوْلُوْنَ يٰوَيْلَتَنَا مَالِ هٰذَا الْكِتٰبِ لَا يُغَادِرُ صَغِيْرَةً
وَّلَا كَبِيْرَةً اِلَّاۤ اَحْصٰىهَا ۚ وَوَجَدُوْا مَا عَمِلُوْا حَاضِرًا ؕ وَ
لَا يَظْلِمُ رَبُّكَ اَحَدًا ﴿٤٩﴾ ع وَاِذْ قُلْنَا لِلْمَلٰٓئِكَةِ اسْجُدُوْا
لِاٰدَمَ فَسَجَدُوْۤا اِلَّاۤ اِبْلِيْسَ ؕ كَانَ مِنَ الْجِنِّ فَفَسَقَ عَنْ
اَمْرِ رَبِّهٖ ؕ اَفَتَتَّخِذُوْنَهٗ وَذُرِّيَّتَهٗۤ اَوْلِيَآءَ مِنْ دُوْنِيْ وَهُمْ
لَكُمْ عَدُوٌّ ؕ بِئْسَ لِلظّٰلِمِيْنَ بَدَلًا ﴿٥٠﴾ مَاۤ اَشْهَدْتُّهُمْ خَلْقَ
السَّمٰوٰتِ وَالْاَرْضِ وَلَا خَلْقَ اَنْفُسِهِمْ ۪ وَمَا كُنْتُ مُتَّخِذَ
الْمُضِلِّيْنَ عَضُدًا ﴿٥١﴾ وَيَوْمَ يَقُوْلُ نَادُوْا شُرَكَآءِيَ الَّذِيْنَ
زَعَمْتُمْ فَدَعَوْهُمْ فَلَمْ يَسْتَجِيْبُوْا لَهُمْ وَجَعَلْنَا بَيْنَهُمْ
مَّوْبِقًا ﴿٥٢﴾ وَرَاَ الْمُجْرِمُوْنَ النَّارَ فَظَنُّوْۤا اَنَّهُمْ مُّوَاقِعُوْهَا وَ
لَمْ يَجِدُوْا عَنْهَا مَصْرِفًا ﴿٥٣﴾ ع وَلَقَدْ صَرَّفْنَا فِيْ هٰذَا الْقُرْاٰنِ
لِلنَّاسِ مِنْ كُلِّ مَثَلٍ ؕ وَكَانَ الْاِنْسَانُ اَكْثَرَ شَیْءٍ جَدَلًا ﴿٥٤﴾

منزل ۴

48. వారందఱు ప్రభువు సమక్షమున తేఁబడి పంక్తులుగ నిలువఁబెట్టఁబడుదురు. "(చూడుఁడు) మొదటి సారి మిమ్ము సృష్టించి నటుల తుదకు మీరు మా వద్దకు వచ్చితిరి. మీ కొఱకు మేము వాగ్దానకాలము నియమింపము అని మీరు తలఁచి యుంటిరి గదా!" అని చెప్పుదుము. 49. కర్మల పత్రము ఉంచఁబడు నపుడు పాపాత్ములు అందున్న దాని వలన భయపడుటను నీవు చూచెదవు. అయ్యో మా చెడ్డకాలము! ఈ పత్రమునకు ఏమైనది. చిన్నదిగాని పెద్దదిగాని వదలక లిఖించినదే! తాము చేసినది ప్రతిది తమ యెదుటనే చూచెదరు. నీ ప్రభువు ఎవ్వనికైనను అన్యాయము చేయడు. 50. ఆదమునకు సాష్టాంగపడుఁడు అని మేము దేవదూతలకు చెప్పఁగ ఇబ్లీసు తప్ప నందఱును సాష్టాంగపడిరి. ఇబ్లీసు, జిన్నాతులకు చేరినవాఁడు. కావున తన ప్రభువు నా ఆజ్ఞ నుల్లంఘించెను. ఓ జనులారా! ఏమి మీరు నన్ను వదలి ఆతనిని ఆతని సంతానమును స్నేహితులఁగ జేసికొందురా! వారు మీకు శత్రువులు. దుర్మార్గులకు చాల చెడ్డ ఫలితమున్నది. 51. నేను భూమ్యాకాశములను సృష్టించునపుడు గాని వారిని సృష్టించునపుడుగాని వారిని పిలిచి యుండలేదు. నేను దుర్మార్గులను నాకు సహాయులుఁగఁ జేసికొనువాఁడను కాను. 52. ఆ దినమున దేవుఁడు "మీరు ఎవరిని నాకు సాటిగ కల్పించి వారిని నమ్ముచుంటిరో వారిని పిలువుఁడు" అని పలుకును. ఆ పిదప వారు వారిని పిలిచెదరు. కాని వారు వారికి జవాబియ్యరు. వారి మధ్య వినాశ స్థానము కల్పింతుము. 53. పాపాత్ములు అగ్నిని చూచి అందు వారు పడవలసి యున్నది అని గ్రహింతురు. దాని నుండి తప్పించి కొనుటకు మార్గము పొందఁజాలరు. 54. నిశ్చయముగ మేము ఈ ఖురానులో ప్రజల కొఱకు ప్రతి విషయమును పలు విధములుగ వివరించియున్నారము. మానవుఁడు అన్నిటికంటె నెక్కువగ జగడము లాడువాఁడు.

55. వ-మా-మన-తేన్నాస-అన్-యూమినూ-ఇజ్-జా-అహుముల్-హుదా-వ-యస్-తగ్-ఫిరూ-రబ్బ-హుమ్-ఇల్లా-అన్-తా-తియహుమ్-సున్న-తుల్-అవ్వ-లీన-ఔ-యా-తియ-హుముల్-అజాబు-ఖుబులా. 56. వమా-నుర్-సిలుల్-ముర్-సలీన-ఇల్లా-ముబష్షిరీన-వ-మున్-జీ-రీన-వ-యుజా-దిలుల్-లజీన-కఫరూ-బిల్-బాతిలి-లి-యుద్-హిజూ-బిహిల్-హఖ్ఖ-వత్-తఖజూ-ఆయాతీ-వమా-ఉన్-జిరూ-హుజువా. 57. వ-మన్-అజ్-లము-మిమ్మన్-జుక్కిర-బి-ఆయాతి-రబ్బిహీ-ఫ-అత్-రజ-తన్‌హా-వ-నసియ-మా-ఖద్-దమత్-యదాహు. ఇన్నా-జఅల్నా-అలా-ఖులూ-బిహిమ్-అకిన్న-తన్-అన్-యఫ్-ఖహూహు-వ-ఫీ-ఆజాని-హిమ్-వఖ్‌రా. వ-ఇన్-తద్-ఉ-హుమ్-ఇలల్-హుదా-ఫలన్-యహ్-తదూ-ఇజన్-అబదా. 58. వ-రబ్బుకల్-గఫూరు-జుర్ రహ్-మతి. లౌ-యు-ఆఖిజు-హుమ్-బిమా-కసబూ-ల-అజ్జల-లహు-ముల్-అజాబు. బల్-లహుమ్-మౌ-ఇదుల్-లన్-యజిదూ-మిన్-దూనిహీ-మౌ-ఇలా. 59. వ-తిల్-కల్-ఖురా-అహ్-లక్నా-హుమ్-లమ్మా-జలమూ-వ-జ-అల్నా-లి-మహ్-లికి-హిమ్-మౌ-ఇదా. 60. వ-ఇజ్-ఖాల-మూసా-లి-ఫతాహు-లా-అబ్-రహు-హత్తా-అబ్ లుగ-మజ్-మఅల్-బహ్-రైని-ఔ-అమ్‌జియ-హుఖుబా. 61. ఫలమ్మా-బలగా-మజ్-మఅ-బైనిహిమా-నసియా-హూత-హుమా-ఫత్-తఖజ-సబీ-లహూ-ఫిల్-బహ్‌రి-సరబా. 62. ఫ-లమ్మా-జావజా-ఖాల-లి-ఫతాహు-ఆతినా-గదా-అనా-లఖద్-లఖీనా-మిన్-సఫరినా-హాజా-నసబా.

سبحن الذی ١٥ ٣٠١ الكهف ١٨

وما منع الناس ان يؤمنوا اذ جاءهم الهدى ويستغفروا
ربهم الا ان تاتيهم سنة الاولين او ياتيهم
العذاب قبلا ٥٥ وما نرسل المرسلين الا مبشرين
ومنذرين ويجادل الذين كفروا بالباطل ليدحضوا
به الحق واتخذوا ايتي وما انذروا هزوا ٥٦ ومن
اظلم ممن ذكر بايت ربه فاعرض عنها ونسي ما قدمت
يداه انا جعلنا على قلوبهم اكنة ان يفقهوه وفي
اذانهم وقرا وان تدعهم الى الهدى فلن يهتدوا
اذا ابدا ٥٧ وربك الغفور ذو الرحمة لو يؤاخذهم بما
كسبوا لعجل لهم العذاب بل لهم موعد لن يجدوا
من دونه موئلا ٥٨ وتلك القرى اهلكنهم لما ظلموا وجعلنا
لمهلكهم موعدا ٥٩ واذ قال موسى لفتىه لا ابرح حتى ع ٨ ٢٠
ابلغ مجمع البحرين او امضي حقبا ٦٠ فلما بلغا مجمع
بينهما نسيا حوتهما فاتخذ سبيله في البحر سربا ٦١ فلما
جاوزا قال لفتىه اتنا غداءنا لقد لقينا من سفرنا هذا نصبا ٦٢

منزل ٤

55. ప్రజల వద్దకు బోధరాఁగా వారు విశ్వసించి తమ ప్రభువును క్షమాపణ వేఁడుకొనుటకు వారి నెద్దియు ఆటంక పఱుపలేదు. కాని పూర్వికుల గతి తమకు రావలెననియు లేదా యెట్ట యెదుటగా తమకు శిక్ష కలుగవలెననియు వేచియుండుట వారిని ఆటంక పఱచెను. 56. సంతోషవార్త వినిపించు వారలుగను భయపెట్టు వారలుగను ప్రవక్తలను మేము పంపుచున్నారము. అవిశ్వాసులు, సత్యమును ఖండించుటకై అసత్య వాదము లాడుచున్నారు. వారు నా సూచనలను, ఎద్దానినుండి వారు భయపెట్టఁబడిరో దాని నెగతాళిగఁ జేసికొనిరి. 57. ఎవ్వఁడు తన ప్రభువు సూచనలు వినియు వాని నుండి ముఖము త్రిప్పికొని తన చేతులార ముందుగఁ జేసికొని పంపియున్న దానిని మఱచిపోయెనో వానికంటె ఎక్కువ దుర్మార్గుఁడెవ్వఁడున్నాఁడు. వారు ఖురానును గ్రహింపకుండుటకై వారి హృదయములపై తెరలు వేసియున్నారము. వారి చెవులలో భారము ఉంచియున్నారము. నీవు వారిని సన్మార్గము వైపునకు పిలిచినచో వారెన్నఁటికిని మార్గమునకురారు. 58. నీ ప్రభువు క్షమించువాఁడు, దయగలవాఁడు. వారు చేసిన దానికై వారిని పట్టినచో శీఘ్రముగ వారికి శిక్ష విధించును. కాని వారికొఱకు ఒక నియమిత కాలమున్నది. వారు దానినుండి తప్పించికొనిపోవుటకు శరణము పొందఁజాలరు. 59. ఈ పురవాసులు పాపములు చేసినపుడు వారిని నాశము చేసితిమి. వారి వినాశమునకు నొక గడువు నియమించితిమి. 60. మూసా తన యువకునితో "రెండు సముద్రములు కలియుచోటునకు చేరునంత వఱకు నేను ప్రయాణము చేయుచుందును. లేదా అనేక సంవత్సరముల వఱకు నడుచుచుందును" అని చెప్పిన విషయము స్మరింపుము. 61. ఆ పిదప వారిద్దఱు రెండు సముద్రములు కలియుచోటునకు చేరినపుడు తమ చేఁపను మఱచిపోయిరి. అది సముద్రములో తన త్రోవను సొరంగము వలె చేసికొనిపోయెను. 62. ఆ పిదప వారు దాఁటిపోగా మూసా తన యువకునితో "మా భోజనము మాకిమ్ము. ఈ ప్రయాణములో శ్రమపొందితిమి" అని పలికెను.

63. ఖాల-అర-ఐత-ఇజ్-అవైనా-ఇలస్-సఖ్-రతి-ఫ-ఇన్నీ-నసీతుల్-హూత-వమా-అన్-సానీహు-ఇల్లష్-షైతాను-అన్-అజ్-కురహూ-వత్-తఖజ-సబీ-లహూ-ఫిల్-బహ్రి-అజబా. 64. ఖాల-జాలిక-మాకున్నా-నబ్‌గి-ఫర్-తద్దా-తలా-ఆసారి-హిమా-ఖససా. 65. ఫ-వజదా-అబ్-దమ్-మిన్-ఇబా-దినా-ఆతైనాహు-రహ్-మతమ్-మిన్-ఇన్‌దినా-వ-అల్లమ్-నాహు-మిల్-లదున్నా-ఇల్మా. 66 ఖాల-లహూ-మూసా-హల్-అత్-తబి-ఉక-తలా-అన్-తుఅల్-లి-మని-మిమ్మా-ఉల్-లిమ్‌త-రుష్‌దా. 67. ఖాల-ఇన్నక-లన్-తస్-త తీత-మఇయ-స్రబా. 68. వ-కైఫ-తస్-బిరు-తలా-మా-లమ్-తుహీత్-బిహీ-ఖుబ్రా. 69. ఖాల-స-తజిదునీ-ఇన్‌షా-అల్లాహు-సాబి-రన్-వలా-అతసీ-లక-అమ్రా. 70. ఖాల-ఫ-ఇనిత్-తబత్-తనీ-ఫలా-తస్-అల్‌నీ-తన్-షై-ఇన్-హత్తా-ఉహ్-దిస-లక-మిన్‌హు-జిక్రా. 71. ఫన్-తలఖా-హత్తా-ఇజా-రకిబా-ఫిస్-సఫీనతి-ఖరఖహా. ఖాల-అ-ఖరఖ్-తహా-లి-తుగ్-రిఖ-అహ్-లహా-లఖద్-జీత-షై-అన్-ఇమ్రా. 72. ఖాల-అలమ్-అఖుల్-ఇన్నక-లన్-తస్-తతీ-త-మ-ఇయ-సబ్రా. 73. ఖాల-లా-తుఆ-ఖిజ్‌నీ-బిమా-నసీతు-వలా-తుర్-హిఖ్-నీ-మిన్-అమ్‌రీ-ఉస్రా. 74. ఫన్-తలఖా-హత్తా-ఇజా-లఖియా-గులా-మన్-ఫ-ఖత-లహూ-ఖాల-అ-ఖతల్‌త-నఫ్‌సన్-జ-కియ్యా-తమ్-బిగైరి-నఫ్-సిన్-లఖద్-జీత-షై-అన్-నుక్రా.

سبحٰن الذی ۱۵ ٣٠٢ الكهف ۱۸

قَالَ اَرَءَيْتَ اِذْ اَوَيْنَآ اِلَى الصَّخْرَةِ فَاِنِّيْ نَسِيْتُ الْحُوْتَ ۡ وَ
مَآ اَنْسٰنِيْهُ اِلَّا الشَّيْطٰنُ اَنْ اَذْكُرَهٗ ۚ وَاتَّخَذَ سَبِيْلَهٗ فِي
الْبَحْرِ ۖ عَجَبًا ﴿٦٣﴾ قَالَ ذٰلِكَ مَا كُنَّا نَبْغِ ۖ فَارْتَدَّا عَلٰٓى اٰثَارِهِمَا
قَصَصًا ﴿٦٤﴾ فَوَجَدَا عَبْدًا مِّنْ عِبَادِنَآ اٰتَيْنٰهُ رَحْمَةً مِّنْ عِنْدِنَا
وَعَلَّمْنٰهُ مِنْ لَّدُنَّا عِلْمًا ﴿٦٥﴾ قَالَ لَهٗ مُوْسٰى هَلْ اَتَّبِعُكَ عَلٰٓى
اَنْ تُعَلِّمَنِ مِمَّا عُلِّمْتَ رُشْدًا ﴿٦٦﴾ قَالَ اِنَّكَ لَنْ تَسْتَطِيْعَ
مَعِيَ صَبْرًا ﴿٦٧﴾ وَكَيْفَ تَصْبِرُ عَلٰى مَا لَمْ تُحِطْ بِهٖ خُبْرًا ﴿٦٨﴾
قَالَ سَتَجِدُنِيْٓ اِنْ شَآءَ اللّٰهُ صَابِرًا وَّلَآ اَعْصِيْ لَكَ اَمْرًا ﴿٦٩﴾
قَالَ فَاِنِ اتَّبَعْتَنِيْ فَلَا تَسْـَٔلْنِيْ عَنْ شَيْءٍ حَتّٰٓى اُحْدِثَ
لَكَ مِنْهُ ذِكْرًا ﴿٧٠﴾ فَانْطَلَقَا ۫ حَتّٰٓى اِذَا رَكِبَا فِي السَّفِيْنَةِ خَرَقَهَا ۭ
قَالَ اَخَرَقْتَهَا لِتُغْرِقَ اَهْلَهَا ۚ لَقَدْ جِئْتَ شَيْـًٔا اِمْرًا ﴿٧١﴾
قَالَ اَلَمْ اَقُلْ اِنَّكَ لَنْ تَسْتَطِيْعَ مَعِيَ صَبْرًا ﴿٧٢﴾ قَالَ لَا
تُؤَاخِذْنِيْ بِمَا نَسِيْتُ وَلَا تُرْهِقْنِيْ مِنْ اَمْرِيْ عُسْرًا ﴿٧٣﴾
فَانْطَلَقَا ۫ حَتّٰٓى اِذَا لَقِيَا غُلٰمًا فَقَتَلَهٗ ۙ قَالَ اَقَتَلْتَ
نَفْسًا زَكِيَّةًۢ بِغَيْرِ نَفْسٍ ۭ لَقَدْ جِئْتَ شَيْـًٔا نُّكْرًا ﴿٧٤﴾

منزل ۴

63. "చూచితిరా! మేము విశ్రాంతి కొఱకు రాతియొద్ద బసచేసినపుడు నేను చేఁపను మఱచి పోయితిని. సైతాను దాని విషయము (మీకు) జ్ఞప్తిచేయకుండునటుల నన్ను మఱపించెను. అది అద్భుతముగ సముద్రములో తనదారి చేసికొని పోయెను" అని యువకుఁడు చెప్పెను. 64. ఇదే మేము కోరుచున్నది అని మూసా పలికెను. ఆ పిదప వారు తమపాదముల జాడలను గుర్తించుచు వెనుకకు మరలిరి. 65. ఆ పిదప వారు మా భక్తులలోని యొక భక్తుని కనుఁగొనిరి. ఆతనికి మా యనుగ్రహమొసంగియుంటిమి. ఆతనికి మా నుండి (విద్య) నేర్పియుంటిమి. 66. మూసా ఆతనితో "నీకు నేర్పఁబడిన జ్ఞానమునుండి నాకు నీవు నేర్పుటకై నిన్ను వెంబడింతునా" అని పలికెను. 67. "నీవు నాతోపాటు ఉండి నా కార్యములను చూచి సహింపఁజాలవు. 68. నీవు గ్రహింపలేని దానిని చూచి నీవెట్లు సహించి యుండఁగలవు" అని (ఆ భక్తుడు) మూసాతో పలికెను. 69. దేవుఁడు కోరినచో నీవు నన్ను ఓర్పుగల వానిగ కనుఁగొనెదవు. నీ యాజ్ఞను అతిక్రమింపను" అని మూసా పలికెను. 70. నీవు నన్ను వెంబడించినచో నేను నీకు చెప్ప మొదలిడునంత వఱకు ఏ విషయమును గూర్చియు నన్ను ప్రశ్నింపకుము అని (ఆ భక్తుఁడు) పలికెను. 71. ఆ పిదప వారు బయలుదేఱి పోవుచు ఒక ఓడలోనెక్కినపుడు ఖిజరు దానికి రంధ్రము వేసెను. "నీవు అందుండు వారిని ముంచివేయుటకా దానికి రంధ్రము వేసితివి. నిశ్చయముగ నీవు పెద్ద పని చేసితివి" అని మూసా పలికెను. 72. "నీవు నా వెంట సహనము వహించియుండలేవు. అని నేను చెప్పియుండలేదా" అని ఖిజరు పలికెను. 73. "నేను మఱచిపోయిన దానిని గూర్చి నన్ను పట్టకుము. నా విషయమున కఠినముగ వర్తింపకుము" అని మూసా పలికెను. 74. ఆ పిదప వారు ప్రయాణమై పోవుచు నొకబాలునితో కలిసినపుడు ఖిజరు వానిని చంపివేసెను. "నీవు ఒక పవిత్రమైన ఆత్మను చంపివేసితివి. ఇది ఒక యాత్మహత్యకు బదులుగ లేదు గదా! నిశ్చయముగ నీవు ఒక అసహ్యామైన కార్యము చేసితివి" అని మూసా పలికెను.

75. ఖాల-అలమ్-అఖుల్-లక-ఇన్నక-లన్-తస్-త-త్రీఅ-మ ఇయ-సేబ్రా. 76. ఖాల-ఇన్-సఅల్-తుక-తేన్-షై-ఇమ్-బత్-దహా-ఫలా-తుసా-హిబ్నీ-ఖద్-బలగ్‌త-మిల్-లదున్నీ-ఉజ్‌రా. 77. ఫన్-తేలఖా-హత్తా-ఇజా-అతయా-అహ్‌ల-ఖర్-యతి-నిస్-తత్-అమా-అహ్-లహా-ఫ-అబౌ-అన్-యుజయ్యి-ఫూ-హుమా-ఫ-వజదా-ఫీహా-జిదా-రన్-యురీదు-అన్-యన్-ఖజ్‌జ-ఫ-అఖా-మహూ-ఖాల-లౌ-షీత-లత్-తఖ-జ్‌త-అలైహి-అజ్రా. 78. ఖాల-హాజా-ఫిరాఖు-బైనీ-వ-బైనిక-స-ఉనబ్బి-ఉక-బి-తావీలి-మాలమ్-తస్-తతీత్-అలైహి-సేబ్రా. 79. అమ్మస్-సఫీ-నతు-ఫ-కానత్-లి-మసాకీన-యత్-మలూన-ఫిల్-బహ్‌రి-ఫ-అరత్తు-అన్-అఈ-బహా-వకాన-వరా-అహుమ్-మలికున్-యాఖుజు-కుల్ల-సఫీ-నతిన్-గస్‌బా. 80. వ-అమ్మల్-గులాము-ఫ-కాన-అబ-వాహు-మూ-మినైని-ఫ-ఖషీనా-అన్-యుర్-హిఖ-హుమా-తుగ్-యానన్-వ-కుఫ్‌రా. 81. ఫ-అరద్నా-అన్-యుబ్-దిలహుమా-రబ-హుమా-ఖైరమ్-మిన్‌హు-జకా-తన్-వ-అఖ్-రబ-రుహ్-మా. 82. వ-అమ్మల్-జిదారు-ఫ-కాన-లి-గులామైని-యతీ-మైని-ఫిల్-మదీనతి-వ-కాన-తహ్-తహూ-కన్‌జుల్-లహుమా-వకాన-అబూ-హుమా-సాలి-హన్-ఫ-అరాద-రబ్బుక-అన్-యబ్-లుగా-అషుద్ద-హుమా-వ-యస్-తఖ్-రిజా-కన్-జహుమా-రహ్-మతమ్-మిర్-రబ్బిక-వమా-ఫతల్-తుహూ-తన్-అమ్‌రీ. జాలిక-తావీలు-మాలమ్-తస్-తీత్-అలైహి-సేబ్రా. 83. వ-యస్-అలూనక-తన్-జిల్-ఖర్-నైని-ఖుల్-స-అత్-లూ-అలైకుమ్-మిన్‌హు-జిక్రా.

قال الم ١٦ ٣٠٢ الكهف ١٨

النصف قَالَ اَلَمْ اَقُلْ لَّكَ اِنَّكَ لَنْ تَسْتَطِيْعَ مَعِيَ صَبْرًا ﴿٧٥﴾
قَالَ اِنْ سَاَلْتُكَ عَنْ شَيْءٍۢ بَعْدَهَا فَلَا تُصٰحِبْنِيْ ۚ قَدْ بَلَغْتَ
مِنْ لَّدُنِّيْ عُذْرًا ﴿٧٦﴾ فَانْطَلَقَا ٚ حَتّٰۤى اِذَاۤ اَتَيَاۤ اَهْلَ قَرْيَةِ اِۨسْتَطْعَمَاۤ
اَهْلَهَا فَاَبَوْا اَنْ يُّضَيِّفُوْهُمَا فَوَجَدَا فِيْهَا جِدَارًا يُّرِيْدُ اَنْ
يَّنْقَضَّ فَاَقَامَهٗ ۗ قَالَ لَوْ شِئْتَ لَتَّخَذْتَ عَلَيْهِ اَجْرًا ﴿٧٧﴾ قَالَ
هٰذَا فِرَاقُ بَيْنِيْ وَبَيْنِكَ ۚ سَاُنَبِّئُكَ بِتَاْوِيْلِ مَا لَمْ تَسْتَطِعْ عَّلَيْهِ
صَبْرًا ﴿٧٨﴾ اَمَّا السَّفِيْنَةُ فَكَانَتْ لِمَسٰكِيْنَ يَعْمَلُوْنَ فِي الْبَحْرِ
فَاَرَدْتُّ اَنْ اَعِيْبَهَا وَكَانَ وَرَآءَهُمْ مَّلِكٌ يَّاْخُذُ كُلَّ سَفِيْنَةٍ
غَصْبًا ﴿٧٩﴾ وَاَمَّا الْغُلٰمُ فَكَانَ اَبَوٰهُ مُؤْمِنَيْنِ فَخَشِيْنَاۤ اَنْ يُّرْهِقَهُمَا
طُغْيَانًا وَّكُفْرًا ﴿٨٠﴾ فَاَرَدْنَاۤ اَنْ يُّبْدِلَهُمَا رَبُّهُمَا خَيْرًا مِّنْهُ زَكٰوةً
وَّاَقْرَبَ رُحْمًا ﴿٨١﴾ وَاَمَّا الْجِدَارُ فَكَانَ لِغُلٰمَيْنِ يَتِيْمَيْنِ فِي
الْمَدِيْنَةِ وَكَانَ تَحْتَهٗ كَنْزٌ لَّهُمَا وَكَانَ اَبُوْهُمَا صَالِحًا ۚ فَاَرَادَ
رَبُّكَ اَنْ يَّبْلُغَاۤ اَشُدَّهُمَا وَيَسْتَخْرِجَا كَنْزَهُمَا ۖ رَحْمَةً مِّنْ رَّبِّكَ ۚ
وَمَا فَعَلْتُهٗ عَنْ اَمْرِيْ ؕ ذٰلِكَ تَاْوِيْلُ مَا لَمْ تَسْطِعْ عَّلَيْهِ صَبْرًا ﴿٨٢﴾ ع
وَيَسْـَٔلُوْنَكَ عَنْ ذِي الْقَرْنَيْنِ ؕ قُلْ سَاَتْلُوْا عَلَيْكُمْ مِّنْهُ ذِكْرًا ﴿٨٣﴾

منزل ٤

75. "నీవు నావెంట సహనము గలిగి యుండలేవు అని నీతో నేను చెప్పియుండలేదా" అని ఖిజరు పలికెను. 76. "దీని తరువాత ఏ విషయమైన నిన్ను ప్రశ్నించినచో నీవెంట నన్ను ఉంచికొనకుము. నాది ఎట్టినింద నీపై నుండఁజాలదు' అని మూసా పలికెను. 77. ఆ పిదప వారు ప్రయాణమై పోయిన ఒక యూరివారిని అన్నము అడుగఁగా వారు వారి కాతిథ్యము చేయ తిరస్కరించిరి. తరువాత వారు అచ్చట క్రిందపడ నున్న ఒకగోడను చూచిరి. ఖిజరు దానిని సరిగా నిలువఁబెట్టెను. "నీవు కోరినచో దానికూలి తీసికొని యుందువు" అని మూసా పలికెను. 78. ఇఁక నాకును నీకును ఎడబాటు గలదు. ఏ విషయములను నీవు సహింపలేక పోయితివో వాని వాస్తవములను ఇఁక నీకుఁ దెలిపెదను అని ఖిజరు పలికెను. 79. ఆ నావ సముద్రములో పనిచేయుచున్న కొందఱు నిఱుపేదవారిది. కావున అందు లోపము కలిగింప కోరితిని. ఎందులకనఁగా ముందు వైపున ప్రతి మంచి నావను బలవంతముగ లాగుకొనునట్టి ఒక రాజుండెను. 80. ఆ బాలుని తల్లిదండ్రులు విశ్వాసులుగ నుండిరి. పిదప అతఁడు దుష్టత్వమును అవిశ్వాసమును వహించి వారిని బలవంతపెట్టునని మేము భీతి చెందితిమి. 81. కావున పవిత్రతయందు దానికంటె శ్రేష్ఠుఁడును, కనికరమున వానికంటె నెక్కువ దగ్గఱగ నుండు వాఁడునగు నట్టి బిడ్డ, వానికి బదులుగ వారి ప్రభువు వారికి నొసంగవలెనని కోరితిమి. 82. ఆ గోడ ఆ పురములో నుండు ఇద్దఱు అనాథ బాలురది. దాని క్రింద వారి ధనము పాఁతియుండెను. వారి తండ్రి పుణ్యాత్ముఁడుగ నుండెను. కావున వారు యౌవనమును పొంది తమ ధనమును తీసికొనవలెనని నీ ప్రభువు తన యనుగ్రహముచే కోరెను. నేను ఎద్దియు నా అభిప్రాయముతోఁ జేయలేదు. ఏ విషయములఁగూర్చి నీవు సహింపలేకపోయితివో వాని వాస్తవము ఇదియే. 83. వారు జుల్‌ఖర్నైను విషయమును గూర్చి నిన్ను ప్రశ్నించుచున్నారు. ఇఁక అతని విషయము మీకు తెలుపుదునని ఓ ప్రవక్త పలుకుము.

84. ఇన్నా-మక్-కన్నా-లహూ-ఫిల్-అర్జి-వ-ఆతైనాహు-మిన్-కుల్లి-షైఇన్-సబబా. 85. ఫ-అత్-బఆ-సబబా. 86. హత్తా-ఇజా-బలగ-మగ్రి-బష్-షమ్సి-వజదహా-తగ్రుబు-ఫీ-ఐనిన్-హమిఅతిన్-వ-వజద-ఇన్-దహా-ఖౌమన్-ఖుల్నా-యా-జల్-ఖర్-నైని-ఇమ్మా-అన్-తు-అజ్-జిబ-వ-ఇమ్మా-అన్-తత్-తఖిజ-ఫీ-హిమ్-హుస్నా. 87. ఖాల-అమ్మా-మన్-జలమ-ఫ-సౌఫ-ను-అజ్-జిబుహూ-సుమ్మ-యురద్దు-ఇలా-రబ్బి-హీ-ఫ-యు-అజ్-జిబుహూ-అజాబన్-నుక్రా. 88. వ-అమ్మా-మన్-ఆమన-వ-అమిల-సాలి-హన్-ఫ-లహూ-జజా-అనిల్-హుస్నా-వ-స-నఖూలు-లహూ-మిన్-అమ్రినా-యుస్రా. 89. సుమ్మ-అత్-బఆ-సబబా. 90. హత్తా-ఇజా-బలగ-మత్-లి-అష్-షమ్సి-వజదహా-తత్-లుఉ-అలా-ఖౌమిల్-లమ్-నజ్-అల్-లహుమ్-మిన్-దూనిహా-సిత్రా. 91. కజాలిక-వఖద్-అహత్నా-బిమా-లదైహి-ఖుబ్రా. 92. సుమ్మ-అత్-బఆ-సబబా. 93. హత్తా-ఇజా-బలగ-బైనస్-సద్-దైనివజద-మిన్-దూని-హిమా-ఖౌమల్-లా-యకా-దూన-యఫ్-ఖహూన-ఖౌలా. 94. ఖాలూ-యా-జల్-ఖర్-నైని-ఇన్న-యాజూజ-వ-మా జూజ-ముఫ్-సిదూన-ఫిల్-అర్జి-ఫ-హల్-నజ్-అలు-లక-ఖర్-జన్-అలా-అన్-తజ్-అల-బైననా-వ-బైన-హుమ్-సద్దా. 95. ఖాల-మా-మక్కన్నీ-ఫీహి-రబ్బీ-ఖైరున్-ఫ-అఈ-నూనీ-బి-ఖువ్వ-తిన్-అజ్-అల్-బైనకుమ్-వ-బైనహుమ్-రద్మా. 96. ఆతూనీ-జుబ-రల్-హదీది-హత్తా-ఇజా-సావా-బైనస్-సద-ఫైని-ఖాలన్-ఫుఖూ-హత్తా-ఇజా-జఅ-లహూ-నారన్-ఖాల-ఆతూనీ-ఉఫ్-రిగ్-అలైహి-ఖిత్రా.



إِنَّا مَكَّنَّا لَهُ فِي الْأَرْضِ وَآتَيْنَاهُ مِنْ كُلِّ شَيْءٍ سَبَبًا ﴿٨٤﴾ فَأَتْبَعَ
سَبَبًا ﴿٨٥﴾ حَتَّىٰ إِذَا بَلَغَ مَغْرِبَ الشَّمْسِ وَجَدَهَا تَغْرُبُ فِي عَيْنٍ
حَمِئَةٍ وَوَجَدَ عِنْدَهَا قَوْمًا ۗ قُلْنَا يَا ذَا الْقَرْنَيْنِ إِمَّا أَنْ
تُعَذِّبَ وَإِمَّا أَنْ تَتَّخِذَ فِيهِمْ حُسْنًا ﴿٨٦﴾ قَالَ أَمَّا مَنْ ظَلَمَ
فَسَوْفَ نُعَذِّبُهُ ثُمَّ يُرَدُّ إِلَىٰ رَبِّهِ فَيُعَذِّبُهُ عَذَابًا نُكْرًا ﴿٨٧﴾ وَأَمَّا مَنْ
آمَنَ وَعَمِلَ صَالِحًا فَلَهُ جَزَاءً الْحُسْنَىٰ ۖ وَسَنَقُولُ لَهُ مِنْ أَمْرِنَا
يُسْرًا ﴿٨٨﴾ ثُمَّ أَتْبَعَ سَبَبًا ﴿٨٩﴾ حَتَّىٰ إِذَا بَلَغَ مَطْلِعَ الشَّمْسِ وَجَدَهَا تَطْلُعُ
عَلَىٰ قَوْمٍ لَمْ نَجْعَلْ لَهُمْ مِنْ دُونِهَا سِتْرًا ﴿٩٠﴾ كَذَٰلِكَ وَقَدْ أَحَطْنَا
بِمَا لَدَيْهِ خُبْرًا ﴿٩١﴾ ثُمَّ أَتْبَعَ سَبَبًا ﴿٩٢﴾ حَتَّىٰ إِذَا بَلَغَ بَيْنَ السَّدَّيْنِ
وَجَدَ مِنْ دُونِهِمَا قَوْمًا لَا يَكَادُونَ يَفْقَهُونَ قَوْلًا ﴿٩٣﴾ قَالُوا يَا ذَا
الْقَرْنَيْنِ إِنَّ يَأْجُوجَ وَمَأْجُوجَ مُفْسِدُونَ فِي الْأَرْضِ فَهَلْ
نَجْعَلُ لَكَ خَرْجًا عَلَىٰ أَنْ تَجْعَلَ بَيْنَنَا وَبَيْنَهُمْ سَدًّا ﴿٩٤﴾ قَالَ مَا
مَكَّنِّي فِيهِ رَبِّي خَيْرٌ فَأَعِينُونِي بِقُوَّةٍ أَجْعَلْ بَيْنَكُمْ وَبَيْنَهُمْ
رَدْمًا ﴿٩٥﴾ آتُونِي زُبَرَ الْحَدِيدِ ۖ حَتَّىٰ إِذَا سَاوَىٰ بَيْنَ الصَّدَفَيْنِ قَالَ
انْفُخُوا ۖ حَتَّىٰ إِذَا جَعَلَهُ نَارًا قَالَ آتُونِي أُفْرِغْ عَلَيْهِ قِطْرًا ﴿٩٦﴾



84. మేము ఆతనికి భూమిలో రాజ్యమొసంగి యుంటిమి. ఆతనికి అన్ని విధములగు నైశ్వర్యము లొసంగియుంటిమి. 85. ఆ పిదప ఒక మార్గముననుసరించెను. 86. (అట్లు పోవుచు) సూర్యుఁడు అస్తమించు ప్రదేశమునకుఁ జేరినపుడు సూర్యుఁడు బురదగుంటలో అస్తమించునట్లు కనఁబడెను. అచ్చట ఆతఁడు ఒకజాతి వారిని చూచెను. ఓ జుల్ఖర్నైను! నీవు వారిని శిక్షింపుము. లేదా వారి విషయమున మేలు చేయుము. అని మేము పలికితిమి. 87. "ఎవఁడు దుర్మార్గుఁడగునో వానిని శిక్షింతుము.' తరువాత అతఁడు తన ప్రభువు వద్దకు పోయి చేరును. పిదప ప్రభువు వానికి కఠిన శిక్ష విధించును. 88. ఎవఁడు విశ్వసించి సత్కార్యములు చేయునో వాని ఫలితము చాల మంచిది. మా కార్యములలో వానితో సులువైన మాట పలుకుదుము" అని జుల్ఖర్ నైను పలికెను. 89. ఆ పిదప ఆతఁడు మఱొక మార్గము ననుసరించెను. 90. (అట్లుపోవుచు) సూర్యుఁడు పుట్టు చోటునకుఁ జేరునపుడు సూర్యుఁడు ఒకజాతివారిపై ఉదయించునట్లు కనఁబడెను. మేము సూర్యునకును వారి మధ్యయు ఎట్టి అడ్డు నుంచలేదు. 91. ఇటులే వారి విషయము. ఆతని యొద్దనున్న సమస్తమును మాకు బాగుగఁదెలియును. 92. ఆ పిదప ఆతఁడు మఱొక మార్గము ననుసరించెను. 93. ఆతఁడు (అట్లుపోవుచు) రెండు కొండల మధ్య చేరఁగా ఆ రెంటికి ఇవతల ఒక జాతి వారిని చూచెను. వారు ఒక మాటయైనను గ్రహింపలేకుండిరి. 94. ఆ జాతివారు "ఓ జుల్ఖర్నైను! యాజూజు మాజూజు అను వారు దేశములో వినాశములు కల్గించుచుందురు. కావున నీవు మాకును వారికిని నడుమ ఒక అడ్డుగోడను నిర్మించుటకై ధనము నిత్తుమా" అని పలికిరి. 95. ఆతఁడు "నా ప్రభువు నాకిచ్చిన శక్తియే శ్రేష్టమైనది. కావున మీరు బలముతో నాకు తోడు పడుఁడు. మీకును వారికిని నడుమ గట్టి గోడను నిర్మింతును. 96. ఇనుప పలకలను నా వద్దకు దీసికొనిరండు" అని పలికెను. "ఆ రెండు కొండల మధ్యనున్న సందును సమముగఁజేసి అందు అగ్ని నూఁదుఁడు" అని పలికెను. ఆ యినుమును అగ్నిగా చేసి వేయగ కరఁగియున్న రాగిని నా యొద్దకుఁ దీసికొనిరండు, దీనిపై పోసెదను" అని యాతఁడు పలికెను.

97. ఫ-మస్-తేడో-అన్-యజ్-హరూహు-వ-మస్-తతా-డో-లహూ-నఖ్‌బా. 98. ఖాల-హాజా-రహ్-మతుమ్-మిర్-రబ్బీ-ఫ-ఇజా-జాఅ-వత్‌దు-రబ్బీ-జఅ-లహూ-దక్కా అ-వకాన-వత్‌దు-రబ్బీ-హఖ్ఖా. 99. వ-తరక్-నా-బత్‌జ-హుమ్-యౌ-మ ఇ-జిన్-యమూజు-ఫీ-బత్-జిన్-వ-నుఫిఖ-ఫిస్-సూరి-ఫ-జమత్-నాహుమ్-జమ్‌త. 100. వ-తరజ్నా-జహన్నమ-యౌ-మ ఇ-జిల్-లిల్-కాఫి-రీన-తర్‌జా. 101. అల్లజీన-కానత్-అత్-యునుహుమ్-ఫీ-గితాఇన్-తన్-జిక్రీ-వ-కానూ-లా-యస్-తతీ-ఊన-సమ్-త. 102. అఫ-హసి-బల్ల-జీన-కఫరూ-అన్-యత్-తఖిజూ-ఇబాదీ-మిన్-దూనీ-ఔలియాఅ-ఇన్నా-అత్-తద్నా-జహన్నమ-లిల్-కాఫిరీన-నుజులా. 103. ఖుల్-హల్-నునబ్బి-ఉకుమ్-బిల్-అఖ్-సరీన-అత్-మాలా. 104. అ-ల్లజీన-జల్ల-సత్-యుహుమ్-ఫిల్-హయా-తిత్-దున్యా-వ-హుమ్-యహ్-సబూన-అన్నహుమ్-యుహ్-సినూన-సున్‌త. 105. ఉలాఇ-కల్-లజీన-కఫరూ-బి-ఆయాతి-రబ్బి-హిమ్-వ-లిఖా-ఇహీ-ఫ-హబి-తత్-అత్-మా-లుహుమ్-ఫలా-నుఖీము-లహుమ్-యౌమల్-ఖియా-మతి-వజ్-నా. 106. జాలిక-జజా-ఉహుమ్-జహన్నము-బిమా-కఫరూ-వత్-తఖజూ-ఆయాతీ-వ-రుసులీ-హుజువా. 107. ఇన్నల్-లజీన-ఆమనూ-వ-అమిలుస్-సాలిహాతి-కానత్-లహుమ్-జన్నాతుల్-ఫిర్-దౌసి-నుజులా. 108. ఖాలి-దీన-ఫీహా-లా-యబ్-గూన-అన్హా-హివలా. 109. ఖుల్-లౌ-కానల్-బహ్రు-మిదా-దల్-లి-కలిమాతి-రబ్బీ-ల-నఫి-దల్-బహ్రు-ఖబ్ల-అన్-తన్-ఫద-కలిమాతు-రబ్బీ-వలౌ-జీనా-బి-మిస్-లిహీ-మదదా.



فَمَا اسْطَاعُوْٓا اَنْ يَّظْهَرُوْهُ وَمَا اسْتَطَاعُوْا لَهٗ نَقْبًا ﴿٩٧﴾ قَالَ
هٰذَا رَحْمَةٌ مِّنْ رَّبِّيْ ۚ فَاِذَا جَآءَ وَعْدُ رَبِّيْ جَعَلَهٗ دَكَّآءَ ۚ وَكَانَ
وَعْدُ رَبِّيْ حَقًّا ﴿٩٨﴾ وَتَرَكْنَا بَعْضَهُمْ يَوْمَئِذٍ يَّمُوْجُ فِيْ بَعْضٍ وَّنُفِخَ
فِي الصُّوْرِ فَجَمَعْنٰهُمْ جَمْعًا ﴿٩٩﴾ وَّعَرَضْنَا جَهَنَّمَ يَوْمَئِذٍ لِّلْكٰفِرِيْنَ
عَرْضَا ﴿١٠٠﴾ الَّذِيْنَ كَانَتْ اَعْيُنُهُمْ فِيْ غِطَآءٍ عَنْ ذِكْرِيْ وَكَانُوْا
لَا يَسْتَطِيْعُوْنَ سَمْعًا ﴿١٠١﴾ اَفَحَسِبَ الَّذِيْنَ كَفَرُوْٓا اَنْ يَّتَّخِذُوْا ع
عِبَادِيْ مِنْ دُوْنِيْٓ اَوْلِيَآءَ ۭ اِنَّآ اَعْتَدْنَا جَهَنَّمَ لِلْكٰفِرِيْنَ نُزُلًا ﴿١٠٢﴾
قُلْ هَلْ نُنَبِّئُكُمْ بِالْاَخْسَرِيْنَ اَعْمَالًا ﴿١٠٣﴾ اَلَّذِيْنَ ضَلَّ سَعْيُهُمْ
فِي الْحَيٰوةِ الدُّنْيَا وَهُمْ يَحْسَبُوْنَ اَنَّهُمْ يُحْسِنُوْنَ صُنْعًا ﴿١٠٤﴾ اُولٰۗىِٕكَ
الَّذِيْنَ كَفَرُوْا بِاٰيٰتِ رَبِّهِمْ وَلِقَاۗىِٕهٖ فَحَبِطَتْ اَعْمَالُهُمْ فَلَا
نُقِيْمُ لَهُمْ يَوْمَ الْقِيٰمَةِ وَزْنًا ﴿١٠٥﴾ ذٰلِكَ جَزَاۗؤُهُمْ جَهَنَّمُ بِمَا كَفَرُوْا
وَاتَّخَذُوْٓا اٰيٰتِيْ وَرُسُلِيْ هُزُوًا ﴿١٠٦﴾ اِنَّ الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا
الصّٰلِحٰتِ كَانَتْ لَهُمْ جَنّٰتُ الْفِرْدَوْسِ نُزُلًا ﴿١٠٧﴾ خٰلِدِيْنَ فِيْهَا
لَا يَبْغُوْنَ عَنْهَا حِوَلًا ﴿١٠٨﴾ قُلْ لَّوْ كَانَ الْبَحْرُ مِدَادًا لِّكَلِمٰتِ رَبِّيْ
لَنَفِدَ الْبَحْرُ قَبْلَ اَنْ تَنْفَدَ كَلِمٰتُ رَبِّيْ وَلَوْ جِئْنَا بِمِثْلِهٖ مَدَدًا ﴿١٠٩﴾

منزل ٤

97. ఆ పిదప యాజూజు, మాజూజు వారు ఆ గోడపై నెక్కఁజాలరు. దానికి రంధ్రము వేయఁజాలరు. 98. ఇది నా ప్రభువు యొక్క అనుగ్రహము. నా ప్రభువు వాగ్దానము వచ్చినపుడు దానిని భూసమముఁగజేసివేయును. నా ప్రభువు వాగ్దానము సత్యము" అని యాతఁడు పలికెను. 99. ఆ దినమున ఒకరిలో నొకరు చొచ్చుకొని పోవునట్లు ప్రజలను వదలుదుము. మఱియు కొమ్ము ఊఁదఁబడును. ఆ పిదప వారినందఱిని ఒకచోట చేర్పుదుము. 100. ఆ దినమున అవిశ్వాసులకెట్ట యెదురుగ నరకము నుంచెదము. 101. ఆ అవిశ్వాసుల కన్నులకు నా ధ్యానవిషయమున అడ్డుగ తెరలు పడియుండెను. వారు ఎద్దియు వినలేకుండిరి. 102. ఇఁక నన్ను వదలి నా భక్తులను తమకు సహాయులఁగ చేసికొనవలెనని అవిశ్వాసులు తలఁచుచున్నారా! మేము అవిశ్వాసుల ఆతిథ్యమునకు నరకము సిద్ధపఱచియే యున్నాము. 103. కర్మలనుబట్టి అందఱికంటె నెక్కువగ నష్టపడినవారెవరో మీకు తెలుపుదునా అని ఓ ప్రవక్తా! పలుకుము. 104. వారు ఇహలోక జీవితమందు చేయు ప్రయత్నములు వ్యర్థమైనను తాము సత్కార్యములు చేయుచున్నామను తలంపుతో నున్నవారు. 105. వారే తమ ప్రభువు సూచనలను, ఆతని దర్శనమును తిరస్కరించినట్టివారు. కావున వారి కర్మలు వ్యర్థమాయెను. కావున తీర్పు దినమందు వారి కర్మలకు ఎట్టి తూకము నియమింపము. 106. వారు అవిశ్వాసులై నా సూచనలను నా ప్రవక్తను ఎగతాళిగఁజేసికొని నందులకు వారికి ఫలితము నరకము. 107. ఎవరు విశ్వసించి సత్కార్యములు చేసిరో స్వర్గవనములు వారికి ఆతిథ్యములు. 108. అందువారు శాశ్వతముగనుందురు. వారు అచ్చటినుండి మార్పు కోరరు. 109. నా ప్రభువు మాటలను వ్రాయుటకు సముద్రము సిరాయైనచో నా ప్రభువు మామాట పూర్తికాక మునుపే, దానికితోఁడుగ దానివంటిది మఱొక సముద్రమును తెచ్చినను అదియు ముగిసిపోవును అని ఓ ప్రవక్తా! పలుకుము.

110. ఖుల్-ఇన్నమా-అన-బష-రుమ్-మిస్-లుకుమ్
యూహా-ఇలయ్యా-అన్నమా-ఇలా-హుకుమ్-ఇలాహున్-
వాహి-దున్-ఫమన్-కాన-యర్జూ-లిఖాఅ-రబ్బిహీ-ఫల్-
యత్-మల్-తెమలన్-సాలిహన్-వలా-యుష్‌రిక్-బి-ఇబా-
దతి-రబ్బిహీ-అహదా.

**సూరయె మర్యమ్ మక్కీ, రుకూ-6, ఆయతె(-89**

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్

1. కాఫ్-హా-యా-ఐన్-సాద్. 2. జిక్‌రు-రహ్-మతి-రబ్బిక-
అబ్దహూ-జక-రియ్యా. 3. ఇజ్-నాదా-రబ్బహూ-నిదా-అన్-
ఖఫియ్యా. 4. ఖాల-రబ్బి-ఇన్నీవహనల్-అజ్‌ము-మిన్నీ-
వష-తఅ-లర్-రాసు-షైబన్‌వలమ్-అకుమ్-బి-దుఆ-ఇక-
రబ్బి-షఖియ్యా. 5. వ-ఇన్నీ-ఖిఫ్-తుల్-మవా-లియ-
మిన్-వరాఈ-వ-కానతిమ్-రఅతీ-ఆఖి-రన్-ఫ-హబ్‌లీ-
మిల్-లదున్‌క-వలియ్యా. 6. యరి-సునీ-వ-యరిసు-
మిన్-ఆలి-యఅ-ఖూబ-వజ్-అల్‌హు-రబ్బి-రజియ్యా. 7.
యాజక-రియ్యా-ఇన్నా-నుబష్-షిరుక-బి-గులా-మినిస్-
ముహూ-యహ్‌యా-లమ్-నజ్-అల్-లహూ-మిన్-ఖబ్లు-
సమియ్యా. 8. ఖాల-రబ్బి-అన్నా-యకూను-లీ-గులా-
మున్-వ-కానతిమ్-రఅతీ-ఆఖిరన్-వ-ఖద్-బలగ్‌తు-
మినల్-కిబరి-ఇతియ్యా. 9. ఖాల-కజా-లిక-ఖాల-రబ్బుక-
హువ-అలయ్యా-హయ్యి-నున్-వఖద్-ఖలఖ్-తుక-మిన్-
ఖబ్లు-వలమ్-తకు-షైఆ. 10. ఖాల-రబ్బిజ్-అల్-లీ-
ఆయతన్-ఖాల-ఆయతుక-అల్లా-తుకల్లి-మన్నాస-సలాస-
లయాలిన్-సవియ్యా. 11. ఫ-ఖరజ-అలా-ఖౌమిహీ-మినల్-
మిహ్-రాబి-ఫఔహా-ఇలై-హిమ్-అన్-సబ్బిహూ-బుక్‌రతన్-
వ-అషియ్యా.



قل إنما أنا بشر مثلكم يوحى إلي أنما إلهكم إله واحد فمن كان
يرجوا لقاء ربه فليعمل عملا صالحا ولا يشرك بعبادة ربه أحدا ﴿١١٠﴾ ع

سورة مريم مكية

بسم الله الرحمن الرحيم
كهيعص ﴿١﴾ ذكر رحمت ربك عبده زكريا ﴿٢﴾ إذ نادى ربه
نداء خفيا ﴿٣﴾ قال رب إني وهن العظم مني واشتعل الرأس
شيبا ولم أكن بدعائك رب شقيا ﴿٤﴾ وإني خفت الموالي من
ورائي وكانت امرأتي عاقرا فهب لي من لدنك وليا ﴿٥﴾ يرثني
ويرث من آل يعقوب واجعله رب رضيا ﴿٦﴾ يزكريا إنا نبشرك
بغلم اسمه يحيى لم نجعل له من قبل سميا ﴿٧﴾ قال رب أنى
يكون لي غلم وكانت امرأتي عاقرا وقد بلغت من الكبر
عتيا ﴿٨﴾ قال كذلك قال ربك هو علي هين وقد خلقتك
من قبل ولم تك شيئا ﴿٩﴾ قال رب اجعل لي آية قال
آيتك ألا تكلم الناس ثلث ليال سويا ﴿١٠﴾ فخرج على قومه
من المحراب فأوحى إليهم أن سبحوا بكرة وعشيا ﴿١١﴾

منزل ٤

110. నేనును మీ వంటి ఒక మానవు(డను. మీ పూజ్యు(డగు దేవు(డు ఒక(డే అని నా యొద్దకు సందేశము వచ్చుచున్నది. కావున ఎవనికి తన ప్రభువును చేర(గలము అని ఆశ గలదో అత(డు సత్కార్యములు చేయవలెను. తన ప్రభువు యొక్క పూజలో నెవ్వని(గూడ సాటిగ(జేయ(గూడదు అని ఓ ప్రవక్తా! పలుకుము.

సూరయె మర్యమ్ మక్కీ 98 వాక్యములు

అమిత దయాళువును ప్రేమించువా(డు నగు అల్లా:పేర

1. కాఫ్-హా-యా-ఐన్-సాద్. దీని యర్థము దేవునికే యెఱుక. అయిన కొందఱు వీని యర్థమిట్లు చేసియున్నారు. కాఫీ-దేవు(డు తన సృష్టికి చాలును. హా-అత(డు సన్మార్గము చూపువా(డు. యా-ఆతని యనుగ్రహ హస్తము అందఱిపై నున్నది. ఐన్-అత(డు సర్వము తెలిసిన యాత(డు. సాద్-అత(డు ఆడిన మాట తప్పు(డు. 2. ఇది నీ ప్రభువు తన భక్తు(డగు జకరియ్యాను అనుగ్రహించిన విషయము. 3. అత(డు తన ప్రభువును రహస్యముగ పిలిచినప్పుడు (అనుగ్రహించినది.) 4. ఓ నా ప్రభువా! నా యెముకలు బలహీనములైనవి. నా తలవెండ్రుకలు ముసలి తనముచే తెల్లపాఱినవి. ఓ నా ప్రభువా! నేను నిన్ను ప్రార్థించియెన్న(డును నిష్ఫలు(డను కాలేదు. 5:6 నా పిమ్మట నా దాయాదుల వలన నాకు భయము గలుగుచున్నది. నా భార్య గొడ్రాలు. కావున నా వారసత్వమును, యాఖూబు సంతతివారి వారసత్వమును పొందునట్టి ఒక వారసుని నీ నుండి అనుగ్రహింపుము. ఆతనిని నీకు ఇష్టుని(గ( జేయుము. అని జకరియ్యా విన్నవించెను. 7. ఓ జకరియ్యా! యహ్యా అను పేరు గల పుత్రు(డు నీకు( గలుగు నను సంతోషవార్త నీకు వినిపించు చున్నాము. ఆతనికి ముందు ఇట్టి పేరుగలవాని(గ నెవ్వనిని జేయలేదు (అని సందేశము పంపితిమి). 8. "ఓ నా ప్రభువా! నా కెట్లు పుత్రు(డు గలుగును. నా భార్య గొడ్రాలు. నేను వయస్సు చెల్లిన ముసలివా(డను" అని జకరీయా పలికెను. 9. "ఇటులే అగును. అది నాకు సులువు. ముందు నీవేమియు లేకుండినపుడు నేను నిన్ను పుట్టించితిని" అని ప్రభువు సెలవిచ్చెను. 10. ఓ నా ప్రభువా! నా కొఱకు ఏదైన గుర్తు నియమింపుము అని జకరియ్యా పలికెను. నీవు బాగుగ నుండియు మూ(డు రాత్రులవఱకు ప్రజలతో సృష్టించెను. 25. ఖర్జూరపు చెట్టు మొదలు పట్టి విదలింపుము. తాజా ఖర్జూరపు పండు నీపె పడును.